ఎఫ్‌డీఏకు బాంబే
హైకోర్టు షాక్!





# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక


ఉజ్బెకిస్తాన్
బాట పట్టిన ప్రధాని మోదీ!




సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | ఆదివారం ఆగస్ట్ 30, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

### ప్రపంచ ఇంధన

## చరిత్రలో సరికొత్త రికార్డు!

**65 బిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు అమెరికా నియంత్రణలోకి**

**పెరుగుతున్న గ్యాస్ ధరల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వ కీలక వ్యూహం**

**ఈ ఒప్పందంతో అమెరికాలో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు**

**వెనెజువెలాలో 100 బిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులకు అవకాశం**



**వాషింగ్టన్:** ప్రమాదకరమైన ఆ ప్రాం తంలో తవ్వకాలు జరపడానికి వెనుకాడే ఇం ధన కంపెనీలను ప్రోత్సహించే లక్ష్యంతో, వెనిజులా చమురు క్షేత్రాలలో అధిక భాగం లో అమెరికా దీర్ఘకాలిక వాటాను దక్కించు కుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శు క్రవా రం రాత్రి ప్రకటించారు. వెనిజులాకు చెందిన 65 బిలియన్ బ్యారెళ్లకు(65 పైగా నిరూపిత చమురు నిల్వలపై నియంత్రణ సాధించేందుకు అమెరికా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుందని ట్రంప్ ప్రకటించారు. ప్రపంచచరిత్రలోనే అతిపెద్ద ఇంధన ఒప్పందమని తెలిపారు. "ఈ చారిత్రాత్మక లావాదేవీ అమెరికా చమురు నిల్వలను రెట్టింపు కంటే ఎక్కువగా పెంచుతుంది.మన చమురు సరఫరాను గణనీయంగా పెంచుతుంది. అమెరికన్లందరికీ గ్యాస్ ధరలను గణనీయంగా తగ్గిస్తుంది." అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వెనిజులా వివరాలు2లో..

## 70 ఏళ్ల భూములకు పట్టాలు.

**నూతనకల్,:** నాడు దొరల చేతుల్లో బందీ అయిన భూములు.. నేడు ప్రజాపాలనలో నిరుపేదల చేతుల్లో పట్టాలుగా మారాయి." దశాబ్ద కాలంగా పరిష్కారానికి నోచుకోని సీలింగ్ భూముల సమస్యకు(జవఊశ్రీఊఅస్త్ర శ్రీఖఅఎం ఊంంబవ) మోక్షం లభించడంతో నూతనకల్ మండల రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రె కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన రైతులకు, పేదలకు సీలింగ్ భూముల పట్టాలను పంపిణీ చేశారు.నాటి ?ధరణితో రైతులను... గోసపెట్టారు: మంత్రులఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 'ధరణి' పోర్టల్ పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ధ్వజమెత్తారు.భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి కల్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, ఏళ్ల నాటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వివరాలు2లో..

**ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే!**



### గిరిజన ఉద్యోగాలు వారికే..

## జీఓను పునరుద్ధరిస్తాం



- అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం
- మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు
- ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం

**పాడేరు (అల్లూరు) :** ' గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం అని, అందరికీ ఆమోదయోగ్యమైన జిఒ ను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నాను - అని సిఎం చంద్రబాబు అన్నారు. శనివారం అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని అన్నారు. అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజు అని చెప్పారు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాం అని తెలిపారు. సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్ అని అన్నారు. " మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేది. మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉంది. ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చు. -- అని చెప్పారు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించామన్నారు. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వానిదన్నారు. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్ టవర్లు పెట్టించి వివరాలు2లో..

## తెలుగు రాష్ట్రాలకు వర్ష గండం.

**మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ**

**సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**అమరావతి:** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల ్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారఆంధ్రప్రదేశ్‌లోని వివరాలు2లో..



## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ ఫైర్!



**ఉత్తరాఖండ్:** 'శుద్ధీకరణ' ఘటనను లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. భారతీయ జనతాపార్టీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో అస్పృశ్యతను చట్టబద్ధంగా నిషేధించారని, మల్లికార్జున ఖర్గే దళితుడనే కారణంతో ఇలా మైదానాన్ని శుద్ధి చేయడం ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని రాహుల్ పేర్కొన్నారు. శనివారం వివరాలు2లో..

### మేయర్, చైర్‌పర్సన్

## ఎన్నికలు ఇక ప్రత్యక్షమే..


### గవర్నర్ ఆమోదముద్ర!

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాజకీయంలోనూ, స్థానిక పరిపాలనా వ్యవస్థలోనూ కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన సవరణ చట్టాలకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. రాష్ట్రంలో పురపాలక, పంచాయతీ రాజ్ చట్టాల్లో సవరణలు చేస్తూ రూపొందించిన బిల్లులపై గౌరవ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ వివరాలు2లో..



### వరదల బీభత్సం నుంచి

## బయటపడ్డ భారతీయులు.




ఆ భయానక క్షణాలను వివరిస్తూ కన్నీటి పర్యంతం

చెట్టుపై గంటల తరబడి తలదాచుకుని ప్రాణాలు కొట్టుకుపోయిన కుటుంబ సభ్యులు

సహాయం అందించిన ప్రభుత్వాలకు బాధితుల కృతజ్ఞతలు

## ఓటర్ల తొలగింపుపై సీఎం రేవంత్ ఫోకస్..

**సీఈసీకి కీలక విజ్ఞప్తి!**

**తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి**

**అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం**

**ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం**



**హైదరాబాద్:** తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారుదీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ వివరాలు2లో..

### దేశవ్యాప్తంగా రేపు

## నీట్ పీజీ-2026 పరీక్ష..

**పకడ్బందీ ఏర్పాట్లు చేసిన కేంద్రం**

**దేశవ్యాప్తంగా రేపు నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణ**

**పటిష్ఠ భద్రత, పారదర్శకతకు పెద్దపీట వేసిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రశ్నపత్రం లీక్ వదంతులు పూర్తిగా అవాస్తవమన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా**



**ఢిల్లీ:**దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) సీట్ల భర్తీకి నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్–పీజీ 2026)కు సర్వం సిద్ధమైంది. ఆదివారం (ఆగస్టు 30) దేశంలోని 340 నగరాల్లో 1,300 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 2.73 లక్షల మందికి పైగా వైద్య గ్రాడ్యుయేట్లు ఈ పరీక్షకు వివరాలు2లో..

# 70 ఏళ్ల భూములకు పట్టాలు.

మొదటి పేజీ తరువాయి

అన్నదాతలకు భరోసా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే చొరవతో నెరవేరిన చిరకాల కల....సీలింగ్ భూములపై హక్కుల కోసం ఏళ్ల తరబడి పోరాడుతున్న పేదల గోడును అర్థం చేసుకుని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన స్థానిక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ చిరకాల కలను సాకారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.? హోరెత్తిన సభా ప్రాంగణం. పట్టాల పంపిణీ కార్యక్రమానికి నూతనకల్ పరిసర గ్రామాల నుంచి రైతులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు 7దశాబ్ద కాలపు నిరీక్షణకు తెరపడి, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి(జష్ట్రఅవట వీఱఅఱర్వతీ =వఋుత్ష్ట్ర =వ౨౨౨) సహకారం, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు గడిచిన మూడు సంవత్సరాల కఠోర శ్రమతో, 3000 ఎకరాలు 2000 మంది లబ్ధిదారుల, చేతికి భూమి పట్టాలు అందడంతో, వారి మోములో ఆనందం వెల్లివిరిసింది. నాయకుల ప్రసంగాలు, పట్టాల పంపిణీ సమయంలో రైతుల హర్షధ్వానాలు, చప్పట్లతో సభా ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

### ప్రపంచ ఇంధన

# చరిత్రలో సరికొత్త రికార్డు!

మొదటి పేజీ తరువాయి

తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్, ఈ ఒప్పందం తన దేశ ఆర్థిక పునరుజ్జీవనానికి దోహదపడుతుందని కొనియాడారు. ఈ సంవత్సరం అమెరికా, వెనిజులా అప్పటి అధ్యక్షుడు నికోలస్ మదురోను పట్టుకున్న తర్వాత, ప్రపంచంలోనే అతిపెద్దవైన ఆ దేశ నిల్వలను వినియోగించుకుంటానని ట్రంప్ ప్రతిజ్ఞ చేశారు. ఇటీవలి కాలంలో, ఇరాన్ సంఘర్షణ మధ్య విపరీతంగా పెరిగిన దేశీయ పెట్రోల్ ధరలను అదుపు చేయాలనే ఒత్తిడి ట్రంప్‌పై ఉన్న విషయం తెలిసిందే. ఈ చమురు ఒప్పం దాన్ని "అమెరికా-వెనిజులా ప్రజలందరికీ ఒక గొప్ప విజయం" అని విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోఅభివర్ణించారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష గండం.

మొదటి పేజీ తరువాయి

ఉత్తరాంధ్ర జిల్లా లైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారువర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ ఫైర్!

మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..'శుద్ధీకరణ' సమాజంలో ఇంకా బతికే ఉన్న అంటరానితనానికి మరో పేరని ఆయన వ్యాఖ్యానించారు. శుద్ధీకరణ పూజను నిర్వహించిన వారిపై, దీనికి మద్దతు ఇచ్చిన ఉత్తరాఖండ్ స్థానిక బీజేపీ నేతలపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులు సమాజంలో ఎదగడం, గౌరవంగా బతకడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదని, ఈ ఘటన వారి కులవివక్ష భావజాలాన్ని స్పష్టం చేస్తోందని మండిపడ్డారుఇంతకీ ఏం జరిగిందంటే..ఆగస్టు 8వ తేదీన హల్ద్వానీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఖర్గే ర్యాలీ ముగిసిన రెండు రోజుల తర్వాత 'శ్రీరామ్ సేన' అనే స్థానిక సంస్థ ఆ మైదానంలో గంగాజలం చల్లి, హవనం (పూజ) నిర్వహించి మైదానాన్ని 'శుద్ధి' చేసింది. దీంతో వివాదం మొదలైంది.

## ఉజ్బెకిస్తాన్‌కు బయలుదేరిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్తాన్ దేశాల్లో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరారు. ఈ పర్యటనలో, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధాన మంత్రి, ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్‌తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరుపుతారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానత, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాల వంటి రంగాలలో సహకారాన్ని ఇరు దేశాధినేతలు సమీక్షించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన అజెండాను ఖరారు చేస్తారని మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రధానమంత్రి తాష్కెంట్‌లోని శాస్త్రి మెమోరియల్‌ను, అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించే అవకాశం ఉందని ప్రామీా వర్గాలు పేర్కొన్నాయి.

# గిరిజన ఉద్యోగాలు వారికే..జీఓను పునరుద్ధరిస్తాం

మొదటి పేజీ తరువాయి

కనెక్టివిటీ పెంచుతామన్నారు. గిరిజనుల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తామన్నారు. 3 నెలల్లో ఇక్కడ ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తామని తెలిపారు. ఏ వైద్య పరీక్ష అయినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నామని.. దీంతో తాను సంతృప్తి చెందడం లేదనీ.. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం అని చెప్పారు. అందరికీ ఆమోదయోగ్యమైనజిఓ ను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నానన్నారు. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చామన్నారు. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ,



మిరియాల నుంచి వస్తోందని సిఎం వివరించారు.

**గ్రామస్థులతో ముఖాముఖి ...**

గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సిఎం చంద్రబాబు.. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా.. శెభాష్ అన్న ముఖ్యమంత్రి.. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారు ? అని ప్రశ్నించారు. ఆర్.కె.(రామకృష్ణ) నగర్ లో మొత్తం 16 మందితో మాట్లాడిన సిఎం... అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు.

# ఎఫ్‌డీఏపై బాంబే హైకోర్టు ఆగ్రహం

**ఢిల్లీ:** ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల తీరుపై ముంబై హైకోర్టుఆగ్రహం వ్యక్తం చేసింది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ (వీజూా) ప్రాంగణంలో పనిచేస్తున్న ఐదు హోటళ్ల లైసెన్సులు రద్దు చేయడాన్ని తప్పుబట్టింది. ఆహార భద్రతా నిబంధనలను 88శాతం మాత్రమే పాటిస్తున్నాయనే కారణంతో వాటిని సీజ్ చేయడం సరైన చర్య కాదని పేర్కొంది. ఆ శాఖ అధికారులు ఎందుకు ఎప్పుడూ తొందరపాటు చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించింది. మీరేమైనా ప్రభువులమని.. ఏమైనా చేయగలమని అనుకుంటున్నారా?అని మండిపడింది. వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించింది.ఈ విషయం గురించి ఇప్పటికే తాము పలుమార్లు సూచించినా

ఎఫ్‌డీఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని జస్టిస్ రవీంద్ర ఘుగే, జస్టిస్ గౌతమ్ అంఖడ్‌లతో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. దీంతో ఐదు ఆహారశాలల (జుఫ్వతీఱవం) లైసెన్సులను నిలిపివేస్తూ ఇచ్చిన ఉత్తర్వును ఎఫ్‌డీఏ ఉపసంహరించుకుంది.ఇటీవల ఎఫ్‌డీఏ (ఖీణూా) అధికారులు ముంబయి క్రికెట్ అసోసియేషన్ ప్రాంగణంలోని పలు హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. వాటిలో 88శాతం ఆహార పదార్థాలు భద్రతా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని గుర్తించారు. అయితే వాటి నిర్వహణలో అపరిశుభ్రత, మూడో పక్షం కార్యకలాపాలు వంటి అవకతవకలు ఉన్నట్లు తేలడంతో నిలిపివేయాలని ఆదేశిస్తూ.. నోటీసులు జారీ చేశారు. ఈ విషయంపై ఎంసీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

## ఓటర్ల తొలగింపుపై సీఎం రేవంత్ ఫోకస్..

మొదటి పేజీ తరువాయి

ఆఫీసర్లను తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### వరదల బీభత్సం నుంచి

## బయటపడ్డ భారతీయులు.



నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదల నుంచి ప్రాణాలతో బయటపడి స్వదేశానికి చేరుకున్న భారతీయులు, ఆ భయానక అనుభవాలను గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. హిమాలయ దేశంలో సంభవించిన జల ప్రళయం ఎంతటి విధ్వంసం సృష్టించిందో వివరిస్తూ, తాము అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీహార్, చెన్నై, మహారాష్ట్రకు చెందిన కార్మికులు, యాత్రికులు, పర్యాటకులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకుని ఆ భయానక క్షణాలను పంచుకున్నారు.బీహార్‌లోని బెట్టియాకు చెందిన వలస కార్మికులు నేపాల్‌లో సంభవించిన వరదలను "ఊహకు అందని ప్రళయం"గా అభివర్ణించారు. "మేము ఐదు నుంచి ఏడుగురం ఉన్నాం. మాలో ముగ్గురు గల్లంతయ్యారు. ఉన్నట్టుండి 20 అడుగుల ఎత్తున నీరు ముంచెత్తింది. పిల్లలను తీసుకుని కొండపైకి పరుగులు తీశాం. గంట తర్వాత నీరు తగ్గడంతో కిందికి వచ్చి వెతికినా, మా వాళ్ల ఆచూకీ లభించలేదు. మళ్లీ వరద రావొచ్చని, వెంటనే అక్కడి నుంచి వెళ్లిపొమ్మని హెచ్చరించడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చేశాం" అని ఓ కార్మికుడు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఉదయం 9:30 గంటలకు పెద్ద శబ్దం విని బయటకు చూడగా, అంతా ధూళీ ధూసరితంగా మారిందని, క్షణాల్లో నీరు చుట్టుముట్టిందని మరో యువకుడు తెలిపాడు. తాము ఎత్తైన ప్రాంతానికి పరుగెత్తామని, కిందికి వచ్చి చూసేసరికి తమ ఇళ్లు గానీ, మనుషులు గానీ కనిపించలేదని కన్నీళ్లతో చెప్పాడుకైలాస్ మానస సరోవర్ యాత్ర కోసం వెళ్లిన చెన్నైకి చెందిన ఓ మహిళ కూడా ఈ ప్రళయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆమె అల్లుడు మాట్లాడుతూ, "ఆగస్టు 24న మా అత్తగారు ఖాట్మండు చేరుకున్నారు. 26న చైనా-నేపాల్ సరిహద్దు ఇమ్మిగ్రేషన్ కార్యాలయం వద్దకు బస్సులో వెళ్తుండగా ఈ విపత్తు సంభవించింది. ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారడంతో డ్రైవర్ బస్సును వదిలి పారిపోయాడు. బస్సులోని 21 మంది కిందకు దిగి పరుగులు తీశారు. మా అత్తగారు ఓ చెట్టు ఎక్కి సుమారు మూడు, నాలుగు గంటల పాటు అక్కడే ఉండిపోయారు. ఆ తర్వాత నేపాల్ సైనిక సిబ్బంది వారిని రక్షించారు" అని వివరించారుమహారాష్ట్రకు చెందిన పర్యాటకులు కూడా తమ భయానక అనుభవాలను పంచుకున్నారు. "ప్రాణాలతో బయటపడతామో లేదోనని నిరంతరం ఆందోళన చెందాం. మా పిల్లలు మాకు ఎంతో ధైర్యం చెప్పారు. మొదట అందరం కలిసే వస్తామని చెప్పినా, పరిస్థితి తీవ్రతరం కావడంతో విమానం ఎక్కేందుకు ఒప్పుకున్నాం. మా వద్ద సరైన పత్రాలు లేకపోయినా నేపాల్ అధికారులు ఎంతో సహాయం చేశారు" అని నాగ్‌పూర్‌కు చెందిన ఓ మహిళ తెలిపారురోడ్లు కొట్టుకుపోవడం, వంతెనలు కూలిపోవడంతో తమ వాహనాలు ముందుకు వెళ్లలేకపోయాయని మరో ప్రయాణికుడు చెప్పాడు. తమను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఏర్పాట్లు చేసిన భారత, నేపాల్ ప్రభుత్వాలకు, మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా రేపు నీట్ పీజీ-2026 పరీక్ష..

మొదటి పేజీ తరువాయి

హాజరుకానున్నారు. పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారుఈ పరీక్ష ద్వారానే దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎండీ (డాక్టర్ ఆఫ్ మెడిసిన్), ఎంఎస్ (మాస్టర్ ఆఫ్ సర్జరీ) వంటి ఉన్నత వైద్య కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తారు. గతేడాదితో పోలిస్తే ఈసారి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 12.5 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (చీదీజుమీ) ఆగస్టు 26న అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. పరీక్ష మొత్తం ఒకే షిఫ్టులో జరగనుందిఅక్రమాలకు తావివ్వం: మంత్రి జేపీ నడాపరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. ఎన్‌బీఈఎంఎస్, టెక్నాలజీ భాగస్వాములు, ఇతర ఏజెన్సీల సంసిద్ధతను ఆయన సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, అత్యంత పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని సూచించారుప్రశ్నపత్రం లీక్ అయిందంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను, మోసపూరిత ప్రచారాలను అభ్యర్థులు నమ్మవద్దని నడ్డా విజ్ఞప్తి చేశారు. "పరీక్ష ప్రారంభానికి కొద్ది సమయం ముందు మాత్రమే అత్యంత సురక్షితమైన, ఎన్‌క్రిప్టెడ్ విధానంలో తుది ప్రశ్నపత్రాన్ని ఎంపిక చేస్తారు. దీనికి బహుళ అంచెల సాంకేతిక, కార్యాచరణ భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. కాబట్టి, ఎవరైనా ప్రశ్నపత్రం ముందుగానే తమకు లభించిందని చెబితే అది పూర్తిగా అవాస్తవం, అభ్యర్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే" అని ఆయన తేల్చి చెప్పారు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కేవలం ఎన్‌బీఈఎంఎస్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సూచించారుభారీ భద్రత, కొత్త సంస్కరణలపరీక్షల సమగ్రతను కాపాడేందుకు ఈసారి పటిష్ఠమైన భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సీసీటీవీ నిఘా, బయోమెట్రిక్ వెరిఫికేషన్, సిగ్నల్ జ్యామర్లు, డైనమిక్ కంప్యూటర్ కేటాయింపు వంటి చర్యలు చేపట్టారు. పరీక్షల పర్యవేక్షణకు సెంట్రల్, రీజనల్ కమాండ్ సెంటర్ల ద్వారా లైవ్ మానిటరింగ్ చేయనున్నారు. ఇందుకోసం 60,000 మందికి పైగా సిబ్బందిని నియమించారుఈ ఏడాది విద్యార్థుల సౌలభ్యం కోసం పలు సంస్కరణలు ప్రవేశపెట్టారు. అభ్యర్థులు తమ సొంత రాష్ట్రంతో పాటు మరో రెండు రాష్ట్రాలను పరీక్షా కేంద్రాల కోసం ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. పరీక్ష జరిగే నగరం సమాచారాన్ని మూడు వారాల ముందే తెలియజేయడంతో, ప్రయాణ ఏర్పాట్లకు విద్యార్థులకు తగినంత సమయం లభించింది. పరీక్షా విధానంలో కూడా మార్పులు చేశారు. 210 నిమిషాల్లో 180 ప్రశ్నలకు సమాధానమిచ్చేలా సమయాన్ని పెంచారు. రిజిస్ట్రేషన్, పరీక్ష సమయంలో ఆధార్ ఆధారిత గుర్తింపును తప్పనిసరి చేశారు. వేలిముద్రలు సరిపోలని సందర్భాల్లో ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ వెరిఫికేషన్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించనున్నారు.

# మేయర్, ఛైర్‌పర్సన్ ఎన్నికలు ఇక ప్రత్యక్షమే..

మొదటి పేజీ తరువాయి

సంతకం చేశారు. గవర్నర్ ఆమోదముద్ర పడటంతో ఈ నూతన సంస్కరణలు అమలులోకి వచ్చాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిగా నూతన విధానంలో నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.గవర్నర్ ఆమోదం పొందిన మున్సిపల్ చట్ట సవరణ ప్రకారం.. ఇకపై రాష్ట్రంలోని కార్పొరేషన్ మేయర్లు, పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకోనున్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న పరోక్ష ఎన్నికల విధానానికి స్వస్తి పలుకుతూ, వార్డు కౌన్సిలర్లు లేదా కార్పొరేటర్లతో సంబంధం లేకుండా ఓటర్లే స్వయంగా తమ పురపాలక నాయకుడిని ఎన్నుకునేలా ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిని పునరుద్ధరించారు. ఈ నిర్ణయంతో స్థానిక సంస్థలలో నాయకత్వ ఎన్నిక ప్రక్రియ పారదర్శకంగా మారడమే కాకుండా, రాజకీయ వ్యూహాలు, క్యాంప్ రాజకీయాలకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారుమరోవైపు పంచాయతీ రాజ్ చట్టంలో కూడా ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో గతంలో ఉన్న రెండు డిప్యూటీ మేయర్, రెండు వైస్ ఛైర్‌పర్సన్ పదవుల సంఖ్యను ఒక్కదానికి కుదించారు. పాలనా వ్యయాన్ని తగ్గించడంతో పాటు పదవుల కేటాయింపులో స్పష్టత తీసుకురావడానికి ఈ నిర్ణయం తోడ్పడుతుందని భావిస్తున్నారు. దీనితో పాటు రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా జిల్లా పరిషత్‌ల సంఖ్యను పెంచేందుకు చట్టసవరణ చేశారు. గతంలో 13గా ఉన్న జిల్లా పరిషత్‌లను ఇప్పుడు 28 జెడ్పీలుగా విస్తరిస్తూ నిర్ణయం తీసుకున్నారుజిల్లాల సంఖ్య పెరిగినప్పటికీ జిల్లా పరిషత్ బోర్డుల విభజన సరిగ్గా జరగకపోవడం వల్ల ఎదురవుతున్న పాలనాపరమైన ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా 28 జెడ్పీల ఏర్పాటు నిర్ణయం సాగింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలకు వేర్వేరుగా జిల్లా పరిషత్‌లు ప్రాతినిధ్యం వహించడం వల్ల గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని అంచనా వేస్తున్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ల ఎన్నిక కూడా ప్రత్యక్ష పద్ధతిలోనే జరిగేలా కొత్త చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచారు.

# గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు, గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి చెట్లు నరకడం తప్ప, నాటాలనే ఆలోచన రాలేదని, తమది నరికే సంస్కృతి కాదని, నాటే సంస్కృతి అని స్పష్టం చేశారు. హరితాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన 'అశ్వత్థ నారాయణ వివాహం' కార్యక్రమంలో నాగబాబు తన అర్ధాంగి పద్మజతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆయన దంపతులు రావి-వేప మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. అడవుల నరికివేత, విచక్షణారహిత మైనింగ్ వంటి చర్యలతో మనమే భూమాతను గాయపరుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారుపర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు తనకు ఒకేరకమైన ఆలోచనలు ఉన్నాయని నాగబాబు తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే తమను ఒకే వేదికపైకి తెచ్చిందని అన్నారు. భారతీయ సంప్రదాయంలో రావి, వేప చెట్లకు విశిష్ట స్థానం ఉందని, వాటిని కలిపి నాటడం వల్ల జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగు తుందని వివరించారఅనంతరం, రూ.24 కోట్ల వ్యయంతో నిర్మిం చనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలిం చారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు ఆయనకు వివరించారు. ఈ నిర్మాణం కోసం తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను నరికివేయకుండా, వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడంపై ఆయన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ హిమశైలజ తదితర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ,ఆగస్టు ,30, 2026
www.trinetnews.com

# బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, కొలమేర వీరాంజనేయ స్వామి ఆలయ విశేషాల

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026







బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం పరిధిలోని కొలమేర గ్రామం ఆధ్యాత్మిక వైభవానికి ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజూ వందలాది మంది భక్తులు ఈ దివ్య క్షేత్రాన్ని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు.

ఈ ఆలయానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. భక్తుల కష్టాలను కడతేర్చే దైవంగా శ్రీ ఆంజనేయ స్వామి వారు ఇక్కడ భక్తులకు అభయమిస్తున్నారు. ముఖ్యంగా మంగళవారం మరియు శనివారాలలో ఈ ఆలయానికి భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. స్వామివారికి ఇష్టమైన ఆకుపూజలు, సిందూర అలంకరణలు మరియు ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

స్థానిక ప్రజల నమ్మకం ప్రకారం, మనసారా వేడుకున్న భక్తుల కోరికలను హనుమంతుడు నెరవేరుస్తాడని ప్రగాఢ విశ్వాసం. గ్రామ ప్రజల సహకారంతో ఈ ఆలయం ఎంతో ప్రశాంత వాతావరణంలో విలసిల్లుతూ, ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది.

# ఖసింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ విశేషాలు.. అద్భుత ఆధ్యాత్మిక వైభవం




త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలై విశాఖపట్నం సమీపంలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి ఉంది. దేశం నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులతో ఈ దివ్య క్షేత్రం నిత్యం కళకళలాడుతుంటుంది.

ఈ ఆలయానికి సంబంధించిన అత్యంత విశిష్టమైన సంప్రదాయం ఏమిటంటే.. కొండపై వెలసిన స్వామివారి మూలవిగ్రహాన్ని ఏడాది పొడవునా సుగంధ ద్రవ్యాలతో కూడిన చందనంతో కప్పి ఉంచుతారు. కేవలం వైశాఖ మాసంలో అత్యంత వైభవంగా జరిగే చందనోత్సవం (అక్షయ తృతియ) రోజున మాత్రమే స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కలుగుతుంది. ఆ ఒక్క రోజు స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు.ఇక ఆలయ శిల్పకళ విషయానికి వస్తే, ఇది ప్రాచీన కాలపు కళా నైపుణ్యానికి అద్దం పడుతుంది. ఇక్కడి కలప మరియు రాతి శిల్పాలు, మండపాలు, గాలిగోపురాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత విశిష్టమైన ఈ పుణ్యక్షేత్రం మన సనాతన ధర్మ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది.

# నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన గాదె..
# పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026




గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసన దీక్షలకు పర్చూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గాదె మధుస్థూ రెడ్డి సంఘీభావం తెలిపారు. శుక్రవారం నాడు ఆయన నేరుగా దీక్షా శిబిరాన్ని సందర్శించి, నిరసనకారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులతో మాట్లాడిన గాదె మధుసూదన రెడ్డి.. శాంతియుతంగా జరుగుతున్న దీక్షా శిబిరాన్ని పోలీసులు అర్ధరాత్రి సమయంలో బలవంతంగా తొలగించడం ఎంతవరకు సమంజసమని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతులు మరియు ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తుంటే, వారి శిబిరాన్ని ఎలా తొలగిస్తారని ఆయన పోలీసుల చర్యలను తప్పుబట్టారు.ప్రజల తాగు, సాగునీటి హక్కుల కోసం జరిగే ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం మరియు పోలీసుల అణచివేత చర్యలను ఎదుర్కొంటూ రైతులు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి తగిన స్పందన వచ్చే వరకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

# బీచ్ అభివృద్ధిపై ఎమ్మెల్యే, ఎంపీల మధ్య మాటల యుద్ధం.. సూర్యలంకలో రాజకీయ రగడ

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



బాపట్ల పర్యాటక రంగంలో కీలకమైన సూర్యలంక బీచ్ అభివృద్ధి అంశం స్థానిక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మరియు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌ల మధ్య ఈ అభివృద్ధి పనుల తీరుతెన్నులపై మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.

కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయంతో సుమారు వంద కోట్ల రూపాయల భారీ నిధులతో సూర్యలంక బీచ్‌లో టూరిజం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే, తాజాగా ఈ నిర్మాణ పనులను పరిశీలించడానికి వెళ్లిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ అక్కడ జరుగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీచ్‌కు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం నిర్మిస్తున్న టాయిలెట్లు, రెస్ట్ రూమ్‌లు తదితర సదుపాయాల నిర్మాణాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వాటిని తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం.ఒకవైపు కోట్ల నిధులతో పర్యాటక వసతులు కల్పిస్తుంటే, మరోవైపు ప్రజాప్రతినిధులే వాటి తొలగింపునకు ఆదేశాలు జారీ చేయడం స్థానికంగా మరియు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై ఇరువర్గాల మధ్య ఆధిపత్య పోరు మరింత ముదిరేలా కనిపిస్తోంది.

# రేషన్ కార్డు ఉన్నవారికి.. ప్రతీ నెలా అకౌంట్లోకి నేరుగా డబ్బులు

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



ఏపీలోని రేషన్ కార్డుదారులకు కూటమి ప్రభుత్వం ఒక కీలక శుభవార్తను అందించింది. రేషన్ సరుకులతో పాటు, మిగిలిన కోటాను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లలోకి నగదు రూపంలో జమ చేయాలని ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చి, రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే గుజరాత్ రాష్ట్రంలో ఈ విధానం అత్యంత విజయవంతంగా అమలవుతోంది. అక్కడి పద్ధతులను అధ్యయనం చేయడానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రత్యేకంగా పరిశీలనలు కూడా జరిపారు. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా లబ్ధిదారులకు మరింత మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలు అధికారికంగా వెలువడే అవకాశం ఉంది.

# మేయర్, మున్సిపల్ చైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు.. మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంచలన నిర్ణయానికి రాజముద్ర పడింది. రాష్ట్రంలో మున్సిపల్ చట్ట సవరణకు గౌరవ గవర్నర్ అమోదం తెలిపారు. ఈ కొత్త చట్ట సవరణ ప్రకారం ఇకపై నగర పాలక సంస్థల మేయర్లు మరియు మున్సిపల్ చైర్మన్లను ప్రజలే నేరుగా (డైరెక్ట్‌గా) ఎన్నుకోనున్నారు. దీనివల్ల స్థానిక ప్రజాస్వామ్యం మరింత బలపడటంతో పాటు నాయకుల జవాబుదారీతనం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అలాగే పరిపాలనా సౌలభ్యం కోసం పలు కీలక మార్పులకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మున్సిపాలిటీల్లో రెండుగా ఉన్న వైస్ చైర్మన్ పదవులను ఒకటికి, కార్పొరేషన్లలో రెండుగా ఉన్న డిప్యూటీ మేయర్ స్థానాలను ఒకటికి కుదించే సవరణలకు ఆమోదం లభించింది. దీనితో పాటు రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణను మరింత వేగవంతం చేసే దిశగా, గతంలో ఉన్న 13 జిల్లాల స్థానంలో కొత్తగా 28 జిల్లాల ఏర్పాటుకు ఉద్దేశించిన సమగ్ర ప్రక్రియకు సంబంధించిన సవరణలకు కూడా ఆమోదముద్ర పడింది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మరియు విధివిధానాలు అధికారికంగా వెలువడనున్నాయి.

# ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ మోసాలు ఉపాధి లేమి, ఇసుక మాఫియాపై ప్రజల ఆగ్రహం



త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హామీలను గాలికొదిలేసిన పాలకులు, ఇప్పుడు పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణోౕకా ఇంటింటి ప్రచారాలకు తెరలేపారు. "మేము ఇన్ని చేశాం, అన్ని చేశాం" అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ తీరుపై గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన సమస్యలు మరియు ప్రజా ఆగ్రహం:

ఇసుక, రాయి మాఫియా భారం: ఇప్పటికీ సొంతంగా ఇల్లు కట్టుకోవాలన్నా మట్టి దూలాలు, ఇసుక, రాయి రవాణా ధరలు చుక్కలనంటుతున్నాయి. ట్రాక్టర్ లేదా లారీ ఇసుక కావాలంటే వందల రూపాయలు అవ్‌నప్పటికీ, ఇది పూర్తిగా ఒక మాఫియా లాగా మారి సామాన్యుల నడ్డి విరుస్తోంది.

ఇళ్ల నిర్మాణ హామీల విస్మరణ: ఓట్లకు ముందు ఎన్నో ఇళ్ళు ఇస్తామని నమ్మబలికిన ప్రభుత్వం, ఇంతవరకు ఒక్క నిరుపేదకు కూడా సెంటు స్థలం గానీ, కొత్త ఇల్లు గానీ శాంక్షన్ చేయలేదు. ప్రజలు ఇంటికోసం ఎదురుచూసి మోసపోతున్నారు.

పెరిగిన ధరలు ప్రభుత్వ ధోరణి: ఉప్పు, పప్పు తదితర నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని, మళ్లీ ఎన్నికల వేళ డబ్బులు ఆశ చూపి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

ఉపాధి లేమి వలసలు: ఉపాధి అవకాశాలు లేక ప్రజలు అల్లాడిపోతుంటే, సమస్యలను గాలికి వదిలేసి కేవలం ఆన్‌లైన్ రికార్డులు, పెన్షన్ల పేరిట ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# వర్షాభావం, ఎరువుల భారంతో అల్లాడిపోతున్న అన్నదాతలు నీటి ఎద్దడి, ఉపాధి లేమితో ప్రజాసమస్యలు

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026





ఉమ్మడి గుంటూరు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, విపరీతంగా పెరిగిన ఎరువులు మరియు క్రిమిసంహారక మందుల ధరలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయినప్పటికీ, చేతికి పంట వస్తుందనే నమ్మకం లేక రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది.

**ప్రధాన సమస్యల వివరాలు:**

పెరిగిన పెట్టుబడులు వర్షాభావం: ఎరువులు, మందుల ధరలు విపరీతంగా పెరగడంతో కూలీ నాలి చేసుకునే సామాన్యులు, అప్పులు తెచ్చి పొలాలు కౌలుకు చేసే రైతులు తీవ్ర ఆర్థిక భారాన్ని మోయలేకపోతున్నారు. మరోవైపు వర్షాలు లేకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది.నీటి ఎద్దడి, తాగునీటి సమస్య: పట్టిశమ ద్వారా విజయవాడకు నీళ్లు వస్తున్నాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం సాగునీరు అందడం లేదు. ముఖ్యంగా మాచర్ల తదితర ప్రాంతాల్లో సాగర్ నీళ్లు లేక, తాగునీటి కోసం కూడా ప్రజలు కొట్లాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఉపాధి కరువు ప్రజా డిమాండ్: ఎన్నికల సమయం దగ్గరపడుతున్నా, ప్రజల బేసిక్ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. వ్యవసాయంలో పనులు లేక, ఉపాధి అవకాశాలు కరువై ప్రజలు అల్లాడిపోతున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, కష్టాల్లో ఉన్న రైతులకు తగిన భరోసా కల్పించాలని, తాగునీరు మరియు సాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే నిరుపేదలకు తక్షణమే ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా వేడుకుంటున్నారు.

# క్రీడా స్ఫూర్తితో హాలియాలో ఘనంగా క్రీడా దినోత్సవం






త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

హాలియా: హాకీ దిగ్గజం, భారత హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీ పరిధిలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు.హాలియా బస్టాండ్ నుంచి ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ప్రాధాన్యతను తెలియజేస్తూ, విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సందేశాన్ని అందించారు.

ఈ ర్యాలీని శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత వంటి లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, సిహెచ్ డొమినిక్, రాంబాబు, మండల అధ్యక్షులు బుయ్య పరమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మంగ్య నాయక్, అనిల్, కిరణ్ కుమార్, పర్వతాలు, పరమేష్, నయూం, సీనియర్ క్రీడాకారులు ఎండి అన్వర్ ఖాన్, కోటేష్, పిల్లి నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేదాలలో సృష్టి రహస్యం - హిరణ్యగర్భం మరియు నాలుగు యుగాల ప్రయాణం

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026




సృష్టి ఆవిర్భావం మరియు కాల చక్రానికి సంబంధించిన అద్భుతమైన రహస్యాలు వేదాలలో వివరించబడి ఉన్నాయి. ఈ సృష్టి ఎలా రూపాంతరం చెందిందో మరియు కాలక్రమేణా యుగాలు ఎలా మారావో ఇక్కడ తెలుసుకుందాం:

1. సృష్టి ఆవిర్భావం – హిరణ్యగర్భం

వేదాల ప్రకారం, ఈ సృష్టికి ముందు అంతా శూన్యం లేదా ప్రళయ స్థితి ఉండేది. ఆ ఆదిలో దేవుని మొదటి రూపంగా చెప్పబడే 'హిరణ్యగర్భం' ఆవిర్భవించింది. 'ఏకం' (ఒకటే అయిన పరమాత్ముడు) నుంచి ఈ సమస్త విశ్వం అనేక రూపాలుగా ఎలా విస్తరించింది అనే సృష్టి రహస్యం వేదాలలో స్పష్టంగా ఉంది.

2. సత్యయుగం నుండి కలియుగం వరకు – కాల చక్రంసృష్టి కాలక్రమం నాలుగు ప్రధాన యుగాలుగా విభజించబడి ఉంది. మానవ ఆయుర్దాయం, ధర్మం మరియు నైతిక విలువలు కాలక్రమేణా ఎలా మారుతూ వచ్చాయో ఈ నాలుగు యుగాలు సూచిస్తాయి:సత్యయుగం (ధర్మం): ఈ యుగంలో పూర్తిగా సత్యం, పవిత్రత మరియు ధర్మం వెలుగొందుతాయి. ఎలాంటి పాపాలు, కష్టాలు లేకుండా మానవ జాతి ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతుంది.

త్రేతాయుగం (రామ రాజ్యం): సత్యంతో పోలిస్తే ధర్మం కొద్దిగా తగ్గినప్పటికీ, త్రేతాయుగంలో శ్రీరామచంద్రుని పాలనలో 'రామ రాజ్యం' ఆవిర్భవించి శాంతిభద్రతలు పరిమటకస్తాయి.

ద్వాపరయుగం (కురుక్షేత్రం): ఈ కాలంలో మానవులలో మంచి, చెడుల మధ్య స్పష్టమైన సంఘర్షణ ప్రారంభమై, ధర్మ స్థాపన కోసం మహాభారత కురుక్షేత్ర యుద్ధం జరుగుతుంది.

కలియుగం (అధర్మం): ప్రస్తుత కాలమైన కలియుగంలో అధర్మం, మోసాలు మరియు మానవ విలువలు మసకబారడం, అనేక రకాల సంక్షోభాలు చుట్టుముట్టడం కనిపిస్తుంది.

కాలం మారుతున్న కొద్దీ ధర్మం క్రమంగా క్షీణించి, మళ్లీ సత్యయుగంలో పునరుద్ధరించబడుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయి.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం ,ఆగస్టు ,30, 2026
www.trinetnews.com

# సామాజికవేత్త భాను ప్రసాద్‌ను సన్మానించిన గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

గుంటూరు: గుంటూరు నగరంలో గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ శివప్రసాద్ అధ్యక్షతన "నేషనల్ స్పోర్ట్స్ డే" సందర్భంగా వివిధ క్రీడా విభాగాలకు చెందిన క్రీడాకారులు, కోచ్‌లను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరైన చిలకలూరిపేట పట్టణానికి చెందిన సామాజికవేత్త, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దాక్షిణ్య స్కూల్స్ అధినేత టీ.వీ. రావు, డాక్టర్ గాజుల రామకృష్ణ సన్మాన గ్రహీతలను అభినందించారు. ఈ సందర్భంగా ఏపీ పోలీస్ అథ్లెటిక్స్ కోచ్ గమిడి సాంబశివరావు మాట్లాడుతూ, భాను ప్రసాద్ అనేక సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం పోరాటం చేస్తున్నారని



తెలిపారు. అలాగే ఓటు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ చైతన్యం కల్పిస్తున్నారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, విద్యార్థి దశ నుండి షటిల్‌బ్యాడ్మింటన్‌ఆడుతూఎంతోమంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు అనాథలు, నిరుపేదలకు ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అండగా నిలుస్తున్నారని, అలాంటి వ్యక్తిని సన్మానించడం ఎంతో సముచితమని పేర్కొన్నారు.

సన్మాన గ్రహీత భాను ప్రసాద్ మాట్లాడుతూ, గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌ను స్థాపించి గత పదిహేనేళ్లుగా క్రీడా రంగానికి చెందిన ప్రముఖులతో పాటు క్రీడాకారులను అవార్డులతో ప్రోత్సహిస్తూ, క్రీడా మాగజైన్‌ను నిర్వహిస్తూ క్రీడాకారులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్న జీవీ శివప్రసాద్ క్రీడా రంగానికి ఎంతో సేవ చేస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెప్సీ డైరెక్టర్ రవీంద్ర, ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పాట్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యం, చెస్ అకాడమీ డైరెక్టర్ రవీంద్ర, గుంటూరు బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు రామకృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఘన సన్మానం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



హాలియా: జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి హాలియా ప్రాంతానికి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులనుఘనంగా సన్మానించారు.

అనుముల మండలం హాలియాలోని శ్రీ శ్లోక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు హాజరై క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల జీవితంలో క్రీడల ప్రాధాన్యత ఎంతో గొప్పదని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాధ్య, డైరెక్టర్ గుజ్జర్ నవీన్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనపై బీఆర్ఎస్ సమరశంకశీ- రాష్ట్రంలో రెండు సెప్టెంబర్ నుండి 8 సెప్టెంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపాలని -జగిత్యాల్లో రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావసంత సురేష్ పాల్గొని, నిరసన కార్యక్రమాలను



విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల్లో



చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త, బీఆర్ఎస్ సైనికుడు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి కోరారు


# షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఆహ్వానం



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

చిలకలూరిపేట: పట్టణంలోని నరసరావుపేట రోడ్డు, సాయినగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 8వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 31న (సోమవారం) రుద్రాక్షలతో కూడిన సహస్ర కలశాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పూజల్లో సతీసమేతంగా పాల్గొనాల్సిందిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ – లలితమ్మ దంపతులను ఆలయ ధర్మకర్త, శ్రీ ద్వారకామయి సద్గురు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్. విజయ్ కుమార్ వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆర్ఎంపీ చికిత్స పొందుతూ దుర్మరణం



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు షేక్ నాగూర్ వలి (55) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 19న జంగాలపల్లిలో ఓ రోగికి వైద్యం అందించి తిరిగి వస్తుండగా, బైక్‌పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడటంతో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబసభ్యులు ఆయనను వెంటనే గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. మృతుడి భార్య మస్తాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు ఉన్నాడు.

# ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి.అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం..పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సౌకర్యాలు..గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రం ఉగ్ర నరసింహస్వామి ఆలయఅభివృద్ధికిఅన్నివర్గాల ప్రజలుసహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర



నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలని అన్నారు.

బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ. 10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు.

దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ. 10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు

సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు

# గోపాల్‌పేటలో దోమల బెడద.. సీజనల్ వ్యాధుల భయం వెంటనే ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి ప్రవీణ్ కుమార్

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



గోపాల్‌పేట మండల కేంద్రంలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీసీసీ మీడియా & కమ్యూనికేషన్ పబ్లిసిటీ కోఆర్డినేటర్ మునిగళ్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. దోమల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలోని మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు వెంటనే ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, దోమల బెడదను అరికట్టేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# రాయికల్ 6 వార్డులో దోమలు ఎక్కువా ఉండడంతో మునిసిపల్ సిబ్బందితో శానిటేషన్ స్ప్రే చేస్తున్న ఆరో వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ 6వ వార్డులో వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఉండడం ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు దోమలు నిల్వ ఉండకుండా డ్రైనేజీలపై శానిటేషన్ స్ప్రే చేయిస్తున్న 6వ వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము 6వ వార్డ్ అభివృద్ధి దేయంగా నిరంతరం కృషి చేస్తున్న కౌన్సిలర్ ని 6వ వార్డు ప్రజలుఅభినందించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బిసి మహిళలకు కొత్త పథకాశీ వంద శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్రంలో బీసీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ కొరకై దరఖాస్తు ఆహ్వానించారు ఇందులో 18 నుండి 55 సంవత్సరాల వరకు మహిళలు అర్హులు వితంతు ఒంటరి మహిళల కు ప్రాధాన్యం సెప్టెంబర్,15 వరకు ధరఖాస్తు గడువు రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత ఆర్థిక అభివృద్ధి ఇందిర మహిళా శక్తి ద్వారా సంక్షేమ పథకాలు అవకాశం కల్పించింది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచితబస్సు ప్రయాణం సౌకర్యం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపార అవకాశం వడ్డీ లేనిరుణాలు రుణ భీమా సౌకర్యం ఆరోగ్య లక్ష్మి స్వయం ఉపాధి పథకం ఇంకను వివిధ రకాల పేర్లతో మహిళలకు అవసరమెఎన పథకం కింద బ్యాంకింగ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం అందిస్తున్నారు

ఈ క్రమంలో ఇపుడు బిసి సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలు అందరికీ వంద శాతం సబ్సిడీకింద ఉచితంగా ఇంటి ఇంటికి ప్రతి ఒక్క మహిళ కు కూడా ఇందిరమ్మ కుట్టు మిషన్లు ఇవ్వాలని ఉచిత కుట్టు మిషన్లు కార్యక్రమం ఏర్పాటు చేశారు

ఇందులో భాగంగానే అర్హులైన వారందరికీ మహిళల నుండి అన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించె విధంగా షెడ్యూల్ ప్రకటించారు. తొలి విడత కింద పన్నెండు వేల విలువైన ఆటో మేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయడం కోసం ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఉపాధి అవకాశాలు. కుట్టు మిషన్లు ద్వారా బిసి మహిళలు ఉపాధి పొందే అవకాశం ఉంది. వంద శాతం సబ్సిడీ కింద ఇస్తున్న కుట్టు మిషన్లు ను సద్వినియోగం చేసుకొని వ్యాపారం రంగం ముందుకు సాగాలని కోరారు చాలా మంది మోపుమ సేర్ప్ ద్వారాకుట్టుమిషన్లుశిక్షణ పొంది జీవనోపాది పొందుతున్నారు.

ఈ ఆటో మేటిక్ కుట్టు మిషన్లు ద్వారా పని భారం తగ్గి మహిళా లకు పనిభారం తక్కువకానుంది.

మండల స్థాయిలో పరిశీలించే అవకాశం వుంది

మండలంలోని గ్రామాలకు చెందిన ధరఖాస్తు చేసుకున్న వాటిని మండల పరిషత్ అభివృద్ధి



అధికారి మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న వారికి మున్సిపల్ కమిషనర్ పరిశీలించి అందులో నుండి అర్హులైన ధరఖాస్తు లను ఎంపిక చేసి ఇట్టి జాబితాను జిల్లా స్థాయి అధికారులకు పంపడం జరుగుతుందని జిల్లా. స్థాయిలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఆమోదం పొందిన తర్వాత బిసి మహిళలు అందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందచేయటం జరుగుతోంది

# సారంగాపూర్ మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 9,28000 పంపిణీ చేసిన-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్, 30,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9లక్షల 28 వేల రూపాయల విలువగల చెక్కులను రైతు వేదిక లో పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం సార్ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని అధికారులు ప్రజా ప్రతినిధులకు బిఎల్ఓ లకు దిశానిర్దేశం చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరిఐనా ఓట్లు గల్లంతయితే మీ బిఎల్ఓ దగ్గరికి వెళ్లి సరి చేసుకోగలరని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వహీద్, ఎంపిడిఓ నీరజ, పాక్స్ చైర్మెన్ నరసింహ రెడ్డి,స్తానిక సర్పంచ్ అరుణ శేఖర్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు సొల్లు సురేందర్,మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ కోల శ్రీనివాస్సర్పంచులు కొలపాక రాధరాజు,బాస మహేష్,నాయకులు,రుషేంద్ర శంకర్ రెడ్డి, మ్యాకల శేఖర్,వార్డు మెంబర్ ఫోరం నాంపల్లి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ శ్రీ సరస్వతీ శిశు మందిరం పునర్ నిర్మాణానికి విద్యా సేవకు చేయూత-కురుమ పెద్దమల్లారెడ్డి 20,016 రూపాయలు సహాయం





త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధికి కూర్మ పెద్ద మల్లారెడ్డి 20,116/- విరాళంగా (భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు) శ్రీ బోడగం మోహన్ రెడ్డి కి అందజేశారు.

ఈ సందర్భంగా కడుకుంట్ల ప్రభాకర్ మాట్లాడుతూ మన సంస్కృతి మన సనాతనం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివే విద్యార్థులకు సంస్కృతంగా సనాతన ధర్మాన్ని సంస్కృతిని నేర్పడడంలో ఒక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలోనే జరుగుతుంది, పూర్వ విద్యార్థులు సనాతన ధర్మాన్ని కాపాడే నాయకులు ప్రజలు తోచిన విధంగా శిశు మందిర్ పాఠశాల పునర్విపారానికి సాహయపడగలరని కోరారు

ఈ కార్యక్రమంలో గాజంగి అశోక్ , బొమ్మ కంటి గోపాల్ జీ, కడకుంట్ల ప్రభాకర్ , బూర్ల రాజ గంగారం, మామిడాల లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

విద్యా సంస్థ అభివృద్ధికి అందించిన ఈ విలువైన సహాయానికి శ్రీ సరస్వతీ శిశు మందిరం కార్యవర్గం తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు

విద్యార్థుల అభివృద్ధే మా లక్ష్యం మీ సహకారమే మా బలం.

## గాంధీ హాస్పిటల్ లో అనాధగా ఉన్న వృద్ధుడికి ( డ్రీమ్ ఇండియా హోమ్) సికింద్రాబాద్ నందు లో ఆశ్రయం కల్పించిన చిలకలగూడ పోలీస్ స్టేషన్

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026




గాంధీ ఆసుపత్రి నందు గత మూడు రోజులుగా చికిత్స పొందుతూ ఎవరు లేక చిలకలగూడ పోలీసు అతడి వద్దకు వెళ్లి అతని వివరాలు తెలుసుకోగా అతని పేరురాజు అనే వ్యక్తి వయస్సు సుమారు 60 సంవత్సరాలు భువనగిరి వాస్తవ్యుడు అని తెలిసినది ప్రస్తుతము నాకు ఎవరు లేరు నాకు ఆశ్రయం కల్పించండి అని చిలకలగూడ పోలీసు వారిని కోరగా చిలకలగూడ( ఇన్స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ) గారి ఆదేశాల మేరకు( ఎస్సై శివ) (హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్) డ్రీమ్ ఇండియా హోమ్ సికింద్రాబాద్ నందు చేర్పించడం జరిగింది.

## ఇందిరానగర్ లో 15 ఏళ్లుగా ఇంటి నెంబర్లు ఇవ్వని మునిసిపల్ అధికారులు కలెక్టర్ చొరవతో ఇంటి నెంబర్లు ఇచ్చిన మునిసిపల్




**- అధికారులు కలెక్టర్ మునిసిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి**

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

నిరుపేదలు15 ఏళ్లుగా ఇంటి నెంబర్ల కోసం జగిత్యాల జిల్లారాయికల్పట్టణ ఇందిరా కాలనీ వారు ఎదురుచూపులు ఈ విషయమై జగిత్యాల్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రం ద్వారా స్పందించిన కలెక్టర్ వారికి ఇంటి నెంబర్ ఇవ్వడం సంతోషకరమైన విషయం ఈ విషయంలో కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి హర్షం వెలిబుచ్చారు

గతంలో పలు దినపత్రికలలో ప్రజావాణి ద్వారా ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ప్రకటనలో తెలిపాడు పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీ సుమారు 20 నుంచి 30 మందికి ఇంటి నెంబర్లు కేటాయించినందుకు కలెక్టర్ కి అలాగే రాయికల్ మున్సిపల్ కమిషనర్ కి చైర్మన్ కి కౌన్సిలర్ కి కృతజ్ఞతలు రాజమౌళి తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆదాయ నివాస ధ్రువపత్రాలకు ప్రభుత్వ ఇతర ప్రభుత్వ సేవల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం జరిగిందని ఆడెపు రాజమౌళి ఆనందం వ్యక్తం పరిచారు

## మతాలు వేరైనా రక్షాబంధన్ తో అన్నా చెల్లెల అనుబంధాన్ని నిర్వర్తించిన మున్న,సరిత

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



మనుషులంతా ఒక్కటే అని నిరూపించిన మతాలు వేరైనా ప్రేమ ఆప్యాయతలకు హద్దులేవని అన్నాచెల్లెల అనుబంధాన్ని సరిత మున్న రాఖీ బంధము తో చాటుతుంది జగిత్యాల జిల్లా రాయికల్ కు చెందిన ముస్లిం మతస్థుడు మున్న వర్షకు సోదరి సరిత చిన్ననాటి నుంచి ప్రతి రాఖీ పండుగకు రాఖీ కడుతున్నారు. ఎతా కొనసాగుతున్న ఈ ఆత్మీయ బంధం మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికగా నిలుస్తుంది ప్రేమకు మతంతో సంబంధం లేదని చాటుతూ విరు ఆదర్శంగా నిలుస్తున్నారు

## ఘనంగా 44,వ శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి గిరిప్రదక్షిణ..

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



నీవునాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం కలిసి మనదేశానికి, ధర్మానికి రక్ష అని ధర్మరక్షలు కట్టుకున్న భక్తులు...ప్రతీనెల పౌర్ణమి రోజు జరిగే జగిత్యాల జిల్లా మల్యాల్ మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి గిరిప్రదక్షిణ శుక్రవారం శ్రావణ (రాఖీ) పూర్ణిమ సందర్భంగా 44,వ గిరిప్రదక్ష వేలాది మంది భక్తులతో ఘనంగా జరిగింది. కొండగట్టు జైశ్రీరామ్, భారత్ మాతాకీ జయ్ నినాదాలతో మారుమ్రోగింది.



గిరిప్రదక్షిణలో నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం కలిసి మన దేశానికి ధర్మానికి రక్ష అని గిరిప్రదక్షిణ రూపకర్త, ఆచార్యులు ఆత్మరాం మహారాజ్ గిరిప్రదక్షిణ ప్రారంభానికి ముందు సంకల్పం చేయించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తులు ధర్మ రక్షలు కట్టుకున్నారు.

## నూతన గ్రంథాలయ భవనానికి భూమి పూజసర్పంచ్ రాజేశ్వరి మల్లేష్,ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



ఆమనగల్ మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు కావడంతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.స్థానిక సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులు,యువత మరియు పుస్తక ప్రియులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్,దేవేందర్,సీతారాం, జయందర్, కవిత,మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వివేకానంద మిని స్టేడియం లో బాస్కెట్బాల్ కోర్టు కొరకై పది లక్షలు మంజూరు చేస్తాం -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026





చదువులతో పాటు క్రీడలు అవసరం.

గ్రామీణప్రతిభావంతులైనక్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం...ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.హాకీక్రీడాకారుడు,భారతరత్న మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియం లో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఇటీవల పదవి విరమణ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వ ప్రసాద్ ను సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ హాకీ దిగ్గజం, భారతరత్న మేజర్ ధ్యాన్చంద్ క్రీడా రంగానికి అందించిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకం.

**చదువులతో పాటు క్రీడలు అవసరం..**

క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాదు. అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్పిస్తాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోంది.జగిత్యాల మినీ స్టేడియం లో బాస్కెట్ బాల్ కోర్టు పూర్తి కి 10 లక్షలు మంజూరు చేస్తాం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు..క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగం.ఇండోర్ స్టేడియం ను విద్యార్థులు యువత ఉపయోగించుకోవాలి..

జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలి. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్,డ్సో రవి బాబు,కౌన్సిలర్ అరవ లక్ష్మీరాజు,టంగో అధ్యక్షులు నాగేందర్,జిల్లా రెవెన్యూ అధ్యక్షులు వకీల్,యూత్ నాయకులుజంగిలిశశి,ఉపాధ్యాయులు,విద్యార్థులు,అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



వెల్దండ మండల పరిధిలోని వెల్దండ చెర్కూర్ పెద్దాపూర్ గ్రామాలలో 3 గురు వ్యక్తులు చనిపోయారు.శనివారం గోలి శ్రీనివాస్ రెడ్డి మృతల కుటుం బాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం పెద్దాపూర్ గ్రామంలో మృతి చెందిన నర్సమ్మకు 5 వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా వెల్దండ గ్రామంలో మృతి చెందిన చెందిన పుట్ట శ్రీశైలం కుటుంబానికి 5 వేల రూపాయలు అంద జేశారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ మృత్తుల కుటుంబాలకు భవిష్యత్తులో అండగా ఉంటానని అన్నారు.కార్యక్రమంలో వెల్దండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ మండల అధ్యక్షులు జోగయ్య,మాజీ ఎంపీటీసీ జ్యోతినిరంజన్,మాజీ సర్పంచులు అంజి నాయక్, శంకర్ నాయక్,చేర్కూర్ సర్పంచ్ శ్రీనివాసులు,ఉప సర్పంచ్కొండల్,రాంచంద్రయ్యా,మైసయ్య,లాలయ్య, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,బాలు, బర్కం గణేష్, రాజేందర్,ప్రవీణఆనంద్, అంజిమాస్టర్, లింగం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 97ను వెంటనే రద్దు చేయాలిపాలిటెక్నిక్ విద్యార్థులతో జేబీపీ నిరసన జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



**విద్యార్థులతో మాట్లాడుతున్న యెర్ర కామేష్**



కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా యెర్ర కామేష్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్య ప్రత్యేకత దెబ్బతింటుందని అన్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉండేదని, ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులు ఉన్నత విద్యలో అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులతో ప్రభుత్వం కుమ్మక్కై పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేస్తోందని కామేష్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పలువురు పాలిటెక్నిక్ విద్యార్థులు టీసీలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని కోరారు.


జీవో 97ను వెంటనే రద్దు చేయకపోతే విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, బన్నీ, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా కైతల ఫ్యామిలీ (లేట్ కైతల ప్రకాష్) అన్న భాయ్ , వాళ్ళ ఇద్దరు కుమారుడి అయినా కిరణ్ ,నవీన్, అక్క చెల్లెలు చేత రాఖీ కట్టించుకున్న.

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026






రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాటిల్ తన రసిల్పురా ఉండే నివాసం ఉండే కైతాల ఫ్యామిలీ అన్నదమ్ములు. అక్కా చెల్లెళ్లతో చేతుల మీదుగా రాఖీ కట్టించుకుని ఆత్మీయ ఆశీర్వాదాలు అందుకున్నారు.

అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ పండుగను వారు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కా చెల్లెళ్ల రక్షణ బాధ్యత తమపై ఉందని, వారి క్షేమం కోసం ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు. ఈ రాఖీ కార్యక్రమంలో అక్క చెల్లెలు ,బావలు , కైతాల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## కాకినాడ ప్రజలు , స్వచ్ఛంద సంస్థల సహకారంతో "స్వచ్ఛమైన కాకినాడ - పచ్చని కాకినాడ"ను సాధిద్దాం.కాకినాడ ఎమ్ ఎల్ ఎ కొండబాబు.

త్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



ాస్థానిక కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం లో ఆల్ ఈజ్ వెల్ కు మొక్కల సంరక్షణ కోసం స్థలం కేటాయించినందుకు డా చిట్ల కిరణ్,డా అడ్డాల సత్యనారాయణ, కిషోర్ , సభ్యుల చే కాకినాడ ఎమ్ ఎల్ ఎ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ "గ్రీన్ కాకినాడ అభివృద్ధికి చేపట్టవలసిన ముఖ్యమైన చర్యలు మరియు ప్రణాళికలు, పచ్చదనం , పార్కుల పెంపకం నగరం పొడవునా రోడ్డు మార్గాలకు ఇరువైపులా విస్తృతంగా మొక్కలు నాటడం, ఉన్న పార్కులను పునరుద్ధరించడం, కొత్తగా కమ్యూనిటీ గార్డెన్లు, గ్రీన్ జోన్లను ఏర్పాటు చేయడం చేయాలని, అలాగే ఇళ్ల వద్దనే తడి చెత్త , పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను తప్పనిసరి చేయడం,తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువులు తయారు చేయడం , ప్లాస్టిక్ పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, నగరం పరిధిలో ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించడం ,కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రత్యేకమైన సైకిల్ ట్రాక్లు ,కాలినడక మార్గాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. డా అడ్డాల మాట్లాడుతూ "కాకినాడ బీచ్లో రేపు ఉదయం మా ఆల్ ఈజ్ వెల్ సభ్యులు , జెన్ గ్రీన్ విద్యార్థులచే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ "ప్రజల్లో అవగాహన , భాగస్వామ్యం పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు మరియు నివాస సంఘాల ద్వారా "గ్రీన్ కాకినాడ" డ్రైవ్లను నిర్వహిస్తామని, "స్వచ్ఛమైన కాకినాడ - పచ్చని కాకినాడ" అనే నినాదంతో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్, టి.వి. వి . ఎస్. ఎన్ రెడ్డి, డాక్టర్ రవివర్మ ,విక్రమ్ , రాజేంద్ర, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ,ఆగస్టు ,30, 2026

www.trinetnews.com

# పవిత్ర గోదావరి తీరాన ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తున్న ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్ర విశేషాలు




ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో పవిత్ర గోదావరి నది ఒడ్డున కొలువుదీరిన చారిత్రక, ఆధ్యాత్మిక దివ్యక్షేత్రం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. పురాతన కాలం నుంచే ఈ ప్రాంతాన్ని అత్యంత మహిమాన్వితమైన నరసింహ క్షేత్రంగా భక్తులు విశ్వసిస్తూ వస్తున్నారు.

ఆలయానికి సరిగ్గా సమీపంలో పరవళ్ళు తొక్కుతూ ప్రవహించే గోదావరి నది ఇటు వచ్చే ప్రతి ఒక్క భక్తుడికి ఎంతో సమ్మోహనమైన, ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతుంది. ఇక్కడ వెలసిన స్వామివారి ప్రధాన ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలలో విస్తరించి ఉన్న అనేక పురాతన దేవాలయాలు, పవిత్ర స్నాన ఘాట్లు ధర్మపురి ప్రాంతం యొక్క ప్రత్యేకతను, ప్రాశస్త్యాన్ని మరింత ఇనుమడింపజేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధమైన ఇలాంటి చారిత్రక పుణ్యక్షేత్రాలను దర్శించేందుకు నిత్యం వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని సేవించుకుంటారు.

# చేయూత పెన్షన్ల దరఖాస్తుకు ముగియనున్న గడువు.. మరో 3 రోజులే అవకాశం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న చేయూత పెన్షన్ పథకం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. ఈ దరఖాస్తుల గడువు ఈ నెల 31వ తేదీతో అధికారికంగా ముగియనున్న నేపథ్యంలో, అర్హులైన వారు ఎవరైనా మిగిలి ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద సుమారు 3.70 లక్షల మందికి పైగా దరఖాస్తులు సమర్పించుకున్నారు.

ఈ వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా 2.34 లక్షల మంది వితంతువులు, అలాగే 93,151 మంది దివ్యాంగులు ఉన్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అర్హులైన లబ్ధిదారులు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఎంపీడీవోల వద్ద, అలాగే పట్టణ ప్రాంతాలలో వార్డు అధికారులు లేదా మున్సిపల్ కమిషనర్ల కార్యాలయాలలో నేరుగా తమ దరఖాస్తులను అందజేయవచ్చు.

ప్రజల సౌలభ్యం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో కూడా దరఖాస్తు ఫారమ్‌లు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. గడువు సమీపిస్తున్నందున అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం.. తెలంగాణలోని పలు జిల్లాల్లో నేడు మోస్తరు వర్షాలు



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు లేదా ఈదురుగాలులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారికంగా హెచ్చరించింది.

ముఖ్యంగా ఉత్తర మరియు తూర్పు తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామా,, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు తదితర జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడేందుకు బలమైన వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఉరుములు, మెరుపులు వచ్చే ప్రమాదకర సమయాల్లో ప్రజలు ఎవరూ చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని,తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# నేడు అత్యంత కీలకమైన శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



తెలంగాణ శాసనసభలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన అంశాలపై విచారణ జరిపేందుకు ఎథిక్స్ కమిటీ సమావేశం నేడు ఉదయం 11 గంటలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సమావేశంలో ప్రధానంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తమైన అనైతిక ప్రవర్తన మరియు ఆరోపణల అంశంపై కమిటీ కూలంకషంగా విచారించనుంది.

గత మార్చి 29న జరిగిన అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల పాడి కౌశిక్ రెడ్డి అనుచితంగా ప్రవర్తించారనే తీవ్రమైన అంశాన్ని అసెంబ్లీ చైర్మన్/సభ ఎథిక్స్ కమిటీకి అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు జరిగే సమావేశంలో ఆ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్న ఈ పరిణామంపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# డిజిటల్ సేవలే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం: వాట్సాప్, మెయిల్ ఫిర్యాదులపై స్పందించాల్సిందేనని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే కాలం చెల్లిందని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రజల నుంచి అందే విజ్ఞప్తులపై అధికారులు సత్వరమే స్పందించాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తేల్చిచెప్పారు. ప్రజలు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా పంపినప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లోగా పరిష్కార మార్గం చూపాలని ఆయన గట్టిగా ఆదేశించారు.

వనపర్తి జిల్లా పాన్‌గల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో మంత్రి జూపల్లి అధికారులతో కలిసి అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ టెక్నాలజీ విపరీతంగా పెరిగిన ఈ కాలంలో సామాన్య ప్రజలు చిన్న చిన్న పనుల కోసం కూడా ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితి తలెత్తకూడదని హితవు పలికారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# వ్యవసాయ రంగంలో యాంత్రీకరణకు పెద్దపీట.. నేరుగా రైతుల ఖాతాల్లోకే రాయితీ నిధులు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

అన్నదాతలకు వ్యవసాయ పనులను మరింత సులభతరం చేయడంతో పాటు, వారి సాగు ఖర్చులను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేసి పూర్తిస్థాయిలో ఊతమిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

రైతులు కొనుగోలు చేసే ట్రాక్టర్లు మరియు ఇతర ఆధునిక వ్యవసాయ యంత్రాలకు ప్రభుత్వం తరఫున అందించే రాయితీ నిధులను ఇకపై ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హులైన అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయనున్నట్లు



ఆయన వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లబ్ధి పొందేందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5.50 లక్షల మంది రైతులు ఉత్సాహంగా దరఖాస్తు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ఇదిలాఉంటే, రాష్ట్రంలో ఎరువుల కొరత అనే మాటే వినిపించకుండా తగినన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, క్షేత్రస్థాయిలో సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆయన భరోసా కల్పించారు. ముఖ్యంగా 2.79 లక్షల టన్నుల యూరియా మరియు 22 వేల టన్నుల డీఏపీ (DAP) నిల్వలు నిల్వ కేంద్రాల్లో పటిష్టంగా సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# నర్సరీ చిన్నారిపై ప్రైవేట్ టీచర్ అమానుష దాడి.. చితికిపోయిన బోథ్ ఘటన

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రాంతంలో అత్యంత హృదయ విదారకమైన ఘటన వెలుగులోకి వచ్చింది. విద్యను నేర్పించాల్సిన ఒక ప్రైవేట్ పాఠశాలలో లేడీ టీచర్ తన విచక్షణను పూర్తిగా కోల్పోయి, లేత ప్రాయంలో ఉన్న పసిబాలుడిపై అత్యంత అమానుషంగా దాడికి తెగబడిన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పాఠశాలలో నర్సరీ చదువుకుంటున్న కేవలం నాలుగేళ్ల చిన్నారి పట్ల ఆ ఉపాధ్యాయురాలు రాక్షసంగా ప్రవర్తించింది. చిన్నారిని కనికరం లేకుండా చెవి మెలితిప్పుతూ, కర్రతో దేహమంతా కొడుతూ, చెంపలపై మరియు వీపుపై విచక్షణారహితంగా చితకబాదిన దృశ్యాలు ప్రస్తుతం



సోషల్ మీడియాలోనూ, స్థానికంగానూ తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి.

పాఠశాల నుండి ఇంటికి తిరిగి వెళ్లిన బాలుడి శరీరంపై ఉన్న తీవ్రమైన గాయాలు, వాపులను గమనించిన తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై వెంటనే ఆరా తీశారు. అనుమానం వచ్చి పాఠశాల యాజమాన్యాన్ని నిలదీయగా పొంతన లేని సమాధానాలు రావడంతో, వారు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించారు. ఆ ఫుటేజ్‌లో టీచర్ అఘాయిత్యం బయటపడటంతో తల్లిదండ్రుల గుండెలు పగిలిపోయాయి. పసిబిడ్డపై జరిగిన ఈ దారుణ అకృత్యంపై బాధితుల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి సంబంధిత ఉపాధ్యాయురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. అభం శుభం తెలియని చిన్నారిపై జరిగిన ఈ అణచివేత మరియు దాడిపై సర్వత్రా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

# తెలంగాణ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ కీలక సమావేశం.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ

హైదరాబాద్‌లోని శాసనసభ వేదికగా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైన తెలంగాణ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ (నీతి నియమాల సంఘం) సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భేటీకి విధిగా హాజరుకావాలని కోరుతూ వివాదాస్పద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కమిటీ ప్రత్యేకంగా నోటీసులు జారీ చేసినట్లు సమాచారం వెలువడింది. ఇటీవల కాలంలో ఆయనపై వ్యక్తమైన పలు అధికారిక ఫిర్యాదులు, తీవ్రమైన ఆరోపణలు మరియు ప్రవర్తనా తీరుపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు రాజకీయ వర్గాల్లో స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. మరోవైపు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని, శాసనసభ నుండి సస్పెండ్ చేయడంతో పాటు వేటు వేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వర్గాలపై మరియు అసెంబ్లీ అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి క్రమంగా పెరుగుతోంది.


ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో, ఎథిక్స్ కమిటీ ఈ సమావేశంలో ఎలాంటి సంచలన నిర్ణయాలు తీసుకుంటుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొనగా, ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు

# కొత్త కారుకు పూజ కోసం వెళ్లి.. అదే కారు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

హైదరాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జీవితంలో ఎంతో సంతోషంగా కొనుగోలు చేసిన కొత్త కారుకు శాస్త్రోక్తంగా పూజలు చేయించుకోవడానికి వెళ్లిన ఆ కుటుంబంలో ఆనందం క్షణాల్లో ఆవిరైపోయింది.

పోలీసులు మరియు ప్రత్యక్ష సాక్షుల సమాచారం ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ ప్రాంతానికి చెందిన తుమ్ములపల్లి రామచంద్రరావు (70)అనే వృద్ధుడు, తన మేనల్లుడు సాయికుమార్‌తో కలిసి సరికొత్తగా కొనుగోలు చేసిన కారును తీసుకుని జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి సన్నిధిలో కారుకు పూజా



కార్యక్రమాలు ముగిసిన అనంతరం, వాహనాన్ని కొద్దిగా ముందుకు కదపాలని అక్కడ ఉన్న పూజారి సూచించారు.

అయితే, డ్రైవింగ్ చేస్తున్న సాయికుమార్ ఒక్కసారిగా గందరగోళానికి గురై బ్రేక్‌కు బదులుగా పొరపాటున యాక్సిలేటర్ గట్టిగా తొక్కాడు. దీంతో అంతులేని వేగంతో దూసుకెళ్లిన కారు అదుపుతప్పి అక్కడే ఉన్న రామచంద్రరావును తీవ్రంగా ఢీకొట్టింది.

ఈ ఊహించని ఘోర ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రామచంద్రరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నూతన వాహన ఆగమంతో ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ఆశించిన కుటుంబ సభ్యులకు, ఈ కంటి తడిపెట్టే ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ హృదయ విదారక ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు మరియు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ ఎల్.ఓ.సీ ద్వారా ఉచిత వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్న డిసిసి అధ్యక్షుడు అయూబ్



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీ వనం భాస్కర్ ఆరోగ్యం క్షీణించడంతో, ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వనం భాస్కర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ వెంటనే స్పందించి, ఆయనకు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నేడు ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఉచితంగా వైద్యం అందే విధంగా అవసరమైన చర్యలు చేపట్టి, సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు...

వనం భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆయనకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# తెలుగు భాషా దినోత్సవం & జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేదం పాఠశాల, లోకేశ్వరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి కవిత బి. పోశెట్టి గారిని, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ జి. పోశెట్టి గారిని వేదం పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. రమేష్, శ్రీరవీందర్ గారు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని, ఉపాధ్యాయులను అభినందించారు.

తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ, క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



# చెట్లే ప్రకృతికి రక్ష - వాటికి రక్షణగా రాఖీలు.

# అపిలేపల్లి పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమం.

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



సమాజంలో చెట్లే ప్రకృతికి రక్షా అని వాటిక రక్షణగా రాఖీలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అన్నారు.

శుక్రవారం అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, రక్షణకు ప్రతీకగా ప్రతి ఏటా రాఖీ పండుగ జరుపుకొంటారు.

ఈ క్రమంలోనే పవిత్రమైన రక్షాబంధన్ వేడుకలను అపిలేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఒక వినూత్న ఆలోచనతో పాఠశాలలో జరుపుకున్నారు.తొలత చెట్లుకు విద్యార్థులు రాఖీలు ను కట్టి ప్రేమాభిమానాలు చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.చెట్లు మనకు నిత్యం ప్రాణవాయువును అందిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతున్న చెట్లకు రాఖీలు కట్టి వాటిని రక్షించాలనే సందేశాన్ని సమాజానికి, తల్లిదండ్రులకు అందించారు.

పాఠశాల ఆవరణలోని ఉసిరి, టేకు, మామిడి, కొబ్బరి, మహాగని , మేడి, వెలగ, చింత, వక్క సరుగుడు బాదం చెట్ల చుట్టూ విద్యార్థులు చేరి వాటిని వారి కుటుంబ సభ్యులగా భావించి వాటికి కుంకుమ, బొట్లు పెట్టి నీళ్లు పోసి పూజలు చేసి,రాఖీలు కట్టారు. "మొక్కలను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును మనమే కాపాడు కోవడమే" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణపై తోటి విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యా కుసుమాలను జన జాగృతి చేశారు.తధ్వార విద్యార్థులు మొక్కలకు నీరు పోయడం, వాటిని సంరక్షించడం, పండుగలు , జాతర్ల పేరుతో చెట్లను నరికివేయకుండా చూడడం, పుట్టినరోజు నాడు , మాతృదినోత్సవం నాడు అమ్మకు గుర్తుగా మరిన్ని మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చి వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ నేపథ్యంలో

ఈ వినూత్న రాఖీ వేడుకలో సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మయ్య మాట్లాడుతూ. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ప్రకృతి పట్ల, మొక్కల పట్ల ప్రేమ, అనుబంధం ఏర్పడుతుంది అన్నారు.

అదే విధంగా మనుషుల మధ్యే కాకుండా మనిషికి , ప్రకృతికి మధ్య కూడా అవినాభావ సంబంధం ఉండాలని చాటి చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలచే చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హనుమంత రాయుడు , ఉపాధ్యాయ బృందం నాగేశ్వరి , సురేష్ , లోకేష్ , రాజా , విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లా లలిత కుమారి సేవలు ఆదర్శనీయం



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

ప్రధానోపాధ్యాయురాలుగా చల్లా లలిత కుమారి పనిచేస్తూ తనువును చాలించారని, ఆమె 24వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సి అండ్ ఐ జి యమ్ చర్చ్‌లో విశ్వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. ఆమె కూతురు టీచర్ చల్లా విద్యుల్లత, ప్రవల్లిక, ప్రవీణ్, పల్లెపాటి, దీప్స్యా, ప్రో ఇన్ లైన్ జిమ్ నిర్వాహకుడు నవీన్ నిశ్చల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

ఆమె భర్త,వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చింతన్న, జర్నలిస్ట్ లింగప్రసాద్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తూ పాఠశాల విద్యాబోధనగా వేలాది మంది పిల్లలకు విద్యాబోధనతో పాటు, అనాధ, పేద పిల్లల చదువులకు సహాయం చేసి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు తీసుకోవడం క్రమశిక్షణ మారుపేరైన ప్రధానోపాధ్యాయులు పాల్ రాజు, మేరీ రాణితో కలిసి పనిచేసిన లలిత కుమారి సేవలు విద్యా రంగానికి ఎనలేనివి అని కొనియాడారు. ఆమె భర్త, కుమారులు, కుమార్తెలు సామాజిక సేవలో ఉండడం విశేషం అని కొనియాడారు.

ఆమె సేవలు చిరస్మరణీయం అన్నారు.కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీ రమేష్, మాజీ అధ్యక్షులు పాపం పల్లి రామాంజినేయులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, వ× జడ్పీటీసీ కొల్లాపూరి,

ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్స్ ఐసయ్య, డి, నారాయణ పాల్, బిషప్ జాన్సన్ బాబు, గోల్డెన్ బెల్స్ డేవిడ్,ఆమె పెద్ద కుమారుడు ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, ఓబుళరాజు, చర్చ్ సంఘ పెద్దలు రోజ్లీ రాజేష్, అర్థర్ బాబు, బంగ్లా ప్రసాద్, జోసఫ్ కిశోర్ సునీల్, టీచర్ భాస్కర్, శోభా రాణి, శాంతిఐసయ్య, అడ్వకేట్ పరిపూర్ణ,సెలీనా చౌదరి, వినయ,డాక్టర్ మెర్సీ హర్షిణి డాక్టర్ నివేదిత చౌదరి, నిహారిక చౌదరి, ప్రెసిల్లా, శాంతి, సావిత్రి నయోమి,తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు, ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు.



# కొమెర దుర్గారావు కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు


ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

రక్షాబంధన్ సందర్భంగా మాచర్ల పట్టణంలోని టీడీపీ టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు వారి కార్యాలయంలో టిడిపి ఆడబిడ్డలు పచ్చిపాల అనురాధ మరియు టి.దుర్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు కి రక్షాబంధన్ పండుగ శుభకాంక్షలు తెలిపి, రాఖీ కట్టడం జరిగింది.

# పెద్ద కాలువలో కల్లుగీత కార్మికుడు గల్లంతు

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

రెండు రోజుల క్రితం ఏకోనాంపేట గ్రామంలో పిఎఫ్ టి చేసుకుంటూ, దానిలో భాగంగా 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పశువేముల గ్రామంలో గల ఈత చెట్లు కి కల్లు వచ్చే సమయంలో పశువేముల కి చెందిన గీత కార్మికుడు పొచ్చిమల్ల ప్రభుదాస్ గౌడ్ (ఏసోబు) ఈత చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో కాలికి ఉన్న బంధం తెగిపోవడంతో క్రింద ఉన్న పెద్ద కాలువలో పడి గల్లంతయ్యాడు. శనివారం కి రెండు రోజులు అవుతుంది. బాడీ మాత్రం పైకి తేల లేదు. కరెంట్ పట్టి ఉండవచ్చునని భావిస్తున్నారు. కావున దయచేసి ప్రభుదాస్ గౌడ్ ఆచూకీ కనిపెట్టాలని రెండు జిల్లాల కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు పోలగాని బ్రహ్మం గౌడ్ ఎక్సైంజ్ సూపరింటెండెంట్ ను కోరుతున్నానని అన్నారు.



గల్లంతైన ప్రభుదాస్ గౌడ్ (ఫైల్ ఫోటో)

# ఆకస్మిక మృతి చెందిన నారాయణ కుటుంబానికి టిడిపి నేత నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి రూ-10వేల ఆర్థిక సాయం

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



ఒంటిమిట్ట మండలం రాచగుడి పల్లె లోని హరిజనవాడ కు చెందిన కాకి నారాయణ శనివారం ఆకస్మిక మృతి చెందడంతో ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకున్నారు. వాళ్ల కుటుంబ సభ్యులకు ఏదైనా అవసరం ఉంటే తన వద్దకు వచ్చి తెలియజేయాలని మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని నల్లగొండ సుబ్బారెడ్డి అన్నారు.

ఎవరైనా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో సేవా కార్యక్రమాలు ముందుండి నేనున్నానని ఆ గ్రామ ప్రజలకు సహాయం అందిస్తున్న నల్గొండ సుబ్బారెడ్డి గారికి హరిజనవాడ ప్రజలు తెలిపారు.

# ఆపిలేపల్లిలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సి. తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఒకవైపు తెలుగు భాష గొప్పతనం, మరోవైపు క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషకు గొప్ప చరిత్ర, సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. తెలుగు భాషను ప్రేమించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసం, సాహిత్యంపై అవగాహన విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. తెలుగు భాషలోని గొప్ప కవులు, రచయితలు, సాహితీవేత్తల రచనలను విద్యార్థులు చదివి భాషపై మరింత పట్టు సాధించాలని సూచించారు.

తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'మధురశ్రీ' కలం పేరుతో రచనలు చేసిన ఉపాధ్యాయులు పరుశప్ప ప్రత్యేకంగా పాల్గొన్నారు. అలాగే బొమ్మయ్య, రేవన్న, ధరణి, ఉష, సునీత, శివప్రసాద్, రేణుక, జయశ్రీ, అనసూయమ్మ, పరమేశ్వర్ తదితర ఉపాధ్యాయులుకార్యక్రమంలోపాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యతను వివరించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని చెప్పారు.

విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. భాష మన సంస్కృతికి ప్రతిబింబమైతే.. క్రీడలు మన ఆరోగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.

తెలుగు భాషను గౌరవిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల్లో ఉత్సాహం కనిపించింది. తెలుగు భాషపై అవగాహన కార్యక్రమాలతో పాటు క్రీడల ప్రాధాన్యతను వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించారు. "తెలుగు మన గర్వం.. క్రీడలు మన ఆరోగ్యం" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# చదువుకు చక్రాలు.. విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే అమిలినేని

**-విద్యార్థుల కష్టాలు చూసి సైకిళ్ల పంపిణీ.**

**-తెనగల్లులో 'అమిలినేని విద్యాచక్రం'.. రూ.5 కోట్లతో 7,300 సైకిళ్లు: ఎమ్మెల్యే**

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుంటూ కిలోమీటర్లు కొద్దీ నడిచి పాఠశాలలకు వెళ్తున్న దృశ్యాలు చూసి తన మనసు చలించిపోయిందని, వారి కష్టాలను తీర్చాలనే ఉద్దేశంతో ఎస్సార్సీ ట్రస్ట్ సహకారంతో 'అమిలినేని విద్యాచక్రం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.

కుందుర్పి మండలం తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సార్సీ సంస్థ సహకారంతో రూ.5 కోట్ల వ్యయంతో 7,300 సైకిళ్లను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థ చైర్మన్ రాజగోపాల్‌తో పాటు వెంకటేష్, యశ్వంత్, ధర్మతేజ, అవినాష్ తదితరులు, సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల కృషి ఇందులో ఉందన్నారు.

తెనగల్లు నుంచి 9 మంది ఉపాధ్యాయులు

తెనగల్లు గ్రామం నుంచి మెగా డీఎస్సీ ద్వారా తొమ్మిది మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు.






రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా పరీక్ష రాయగా 16,500 మందికి ఉద్యోగాలు లభించాయని, అందులో తెనగల్లు నుంచి తొమ్మిది మంది ఉద్యోగాలు పొందడం గ్రామానికి గర్వకారణమన్నారు.

కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేసి వారిని, వారి కుటుంబాలను అవమానించడం సరికాదని అన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారిపై విమర్శలు చేశారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు.

పేద విద్యార్థికి అండగా

తెనగల్లు గ్రామానికి చెందిన పేద విద్యార్థి భారతి న్యాయ విద్య చదివే బాధ్యతను తాము తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో త్వరలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో బీటీపీ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించిన ఎమ్మెల్యే.. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికికృషి చేస్తున్నారని తెలిపారు. యువతకుఉద్యోగ,ఉపాధిఅవకాశాలుకల్పించేందు కు పరిశ్రమలను తీసుకువస్తున్నారని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేస్తూ పట్టా భూముల పాస్‌పుస్తకాలపై అప్పటి సీఎం జగన్ తన బొమ్మను వేసుకున్నారని ఆరోపించారు. తాము కష్టపడి సంపాదించామని, లంచాలు తీసుకోలేదని, భూ కబ్జాలకు పాల్పడలేదని అన్నారు.

మరో పదిహేనేళ్లుకూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, అందరం కలిసికట్టుగా పనిచేసి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# భద్రాచలంలో గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు

# గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రారంభమైన పుష్కర పనులు



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో రు. 46.65 కోట్లు నిధులతో ముడుదశల్లో ఘాట్ నిర్మాణాలు

భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు - 2027 కోసం ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణాలు శనివారం ప్రారంభమైనాయి.

గోదావరి నది ఆయకట్టు పరివాహక ప్రాంతంలో ప్రారంభించిన ఈ పుష్కర పనుల కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ క్రమంలో పురోహిత పండితులు జిల్లా కలెక్టర్,భద్రాచలం ఎమ్మెల్యేతో పూజలు నిర్వహించారు.అనంతరం జే.సీ.బీ సహాయంతో మట్టిని తీసి భూమి పూజ తో పుష్కర పనులను అంగరంగ వైభవంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలు 2027 కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రు. 46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు.రెండో విడత పనులు రు. 1.75 కోట్లు,మూడో విడత పనులు రు. 60 లక్షలు మొత్తం రు.49కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఈడాది మార్చ్ నెల లోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు.

మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు, అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు. చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు.

అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రు. 351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతునట్లు తెలిపారు.

అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు.

ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు.

అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని కంటికి రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం టెంపుల్ ఈ.వో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఈ మహేశ్వర రావు, డీ.ఈ సబ్ డివిజన్ -1 భాగ్యరాజ్ రాథోడ్,ఈ.ఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈ.వో శ్రీనివాస్,తహసీల్దార్ రవి,వార్డు సభ్యులు సుబ్బా రావు, బండారు శరత్, స్థానిక నేతలు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్,ఏ.ఈ.ఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం ,ఆగస్టు ,30, 2026

www.trinetnews.com

# ఘనంగా తెలుగు భాషా మరియు జాతీయ క్రీడా దినోత్సవాలు

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



స్థానిక బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఎం. పాపారత్నం, వ్యాయామ ఉపాధ్యాయురాలు వి. సుబ్బలక్ష్మిలను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు భాషా ప్రాధాన్యతను, తీపిదనాన్ని తెలుసుకుని భాషా వికాసానికి కృషి చేయాలని కోరారు. అలాగే సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.



# రాత్రిపూట వాహనాల తనిఖీలు

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

స్థానిక మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా గస్తీ నిర్వహించారు.

ఈ సందర్భంగా రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అలాగే అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను విచారించి, పలు వాహనాల వివరాలను పరిశీలించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకే ఈ తనిఖీలు చేపట్టామని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

# ఎస్ఐఆర్ ఫేజ్2పై బీఎల్ఏలకు శిక్షణ

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



మునుగోడు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ఫేజ్2 ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు శిక్షణ కార్యక్రమం శనివారం మునుగోడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు బీఎల్ఏ సూపర్వైజర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ఫేజ్2లో భాగంగా తమ పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడం అర్హులైన ఓటర్లను జాబితాలో నమోదు చేయించడం అవసరమైన సవరణలు చేపట్టడం ఓటర్ల వివరాలను పరిశీలించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ నుంచి మాస్టర్ ట్రైనర్ SIR కోఆర్డినేటర్ శ్రీ మాణిక్యం మల్లేష్ యాదవ్ హాజరై బీఎల్ఏలకు ఫేజ్2లో చేపట్టాల్సిన కార్యాచరణ బూత్ స్థాయిలో నిర్వహించాల్సిన బాధ్యతలు ఓటరు జాబితా పరిశీలన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నాంపల్లి మండలంలోని ప్రతి బూత్ పరిధిలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు తప్పులు ఉన్న వివరాలను గుర్తించి సవరణలకు చర్యలు తీసుకోవాలని నాయకులు బీఎల్ఏలకు సూచించారు ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి బీఎల్ఏలు బీఎల్ఏ సూపర్వైజర్లు వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్



ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

అమనగల్లుమండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు కావడంతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్థానిక సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ వార్డు సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులు, యువత మరియు పుస్తక ప్రియులకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, దేవేందర్, సీతారాం, జయందర్, కవిత మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవు: ఎస్సై మణికృష్ణ

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రయాణికులుతప్పనిసరిగా నిబంధనలు పాటించాలని రాజుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) మణికృష్ణ సూచించారు. రాజుపాలెం ఎస్ ఆఫ్ ఎస్ స్కూల్ వద్ద శనివారం ఆయన వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి, అత్యధిక లోడుతో ప్రయాణికులను తరలిస్తున్న ఒక ప్యాసింజర్ ఆటోను ఎస్సై నిలిపివేశారు. ఆటోలో ప్రమాదకర రీతిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరినీ కిందకు దించి, రోడ్డు ప్రమాదాలపై వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణ నష్టాల గురించి వివరించారు. ప్రయాణికులు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇలాంటి ఓవర్ లోడ్ వాహనాల్లో ప్రయాణించవద్దని హెచ్చరించారు. అనంతరం ఆటో డ్రైవర్‌కు గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటోలో కేవలం పరిమిత సంఖ్యలోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తగు సూచనలు చేశారు. సొంత లాభం కోసం ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకోవద్దని డ్రైవర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేష్ హోంగార్డు చెంచయ్య పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# కోటనెమలిపురి అడ్డరోడ్డు వద్ద ఘోర ప్రమాదం: బైక్‌ను ఢీకొట్టిన కారు, ఒకరికి తీవ్ర గాయాలు

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

కోటనెమలిపురి అడ్డరోడ్డు వద్ద శనివారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక కారు, మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న సానికొమ్ము రాఘవేందర్ రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే రాజుపాలెం సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) మనికృష్ణ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తం మడుగులో పడి ఉన్న బాధితుడిని గమనించిన ఎస్ఐ, వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌ను రప్పించారు. అనంతరం గాయపడిన రాఘవేందర్ రెడ్డిని మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్లలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# గుడ్లవల్లేరు మండలంలో రూ.4.17 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- పోలిమెట్ల-పెంజండ్రకు రూ.1.10 కోట్లు, కొత్తవరం-చేవెండ్రకు రూ.1.80 కోట్లు...**

**- గాదెపూడి ఎం.ఎన్.కె రహదారికి రూ.57 లక్షలు....**

**- విన్నకోట, కట్టవాని చెరువులో రూ.74 లక్షల పనులు ఇప్పటికే ప్రారంభం....**

**- గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తం....**

**- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.....మారుమూల గ్రామాలకు రోడ్లు**

**- ప్రజల మంచి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి....**

**గుడ్లవల్లేరు మండలంలో సాస్కి నిధులతో రూ.4.17 కోట్లతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకారం చుట్టారు. కూటమి నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.**



ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

విన్నకోట, కట్టవాని చెరువు గ్రామాల్లో ఇప్పటికే రూ.74 లక్షల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం కాగా... తాజాగా పోలిమెట్ల నుంచి పెంజంద్ర వరకు రూ.1.10 కోట్లతో, కొతవరం నుంచి చేవెంద్ర వరకు రూ.1.80 కోట్లతో, గాదెపూడి ఎం.ఎన్.కే రహదారికి రూ.57 లక్షలతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. చాలాకాలంగా రోడ్లు అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు గత పర్యటనల్లో ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల పర్యటనల్లో ప్రజలు తెలిపిన రోడ్ల సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంపై ఎమ్మెల్యే రాముకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా గుడివాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు.

గత ప్రభుత్వం రోడ్ల నిర్వహణ, అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితి దారుణంగా మారిందని ఎమ్మెల్యే రాము విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని చెప్పారు.

మంచి రోడ్లు ఉంటే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ పంటలను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందుకునేందుకు ఎంతో ఉపయోగకరంగాఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమని, రోడ్ల సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటికే పలు రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, చేకూరు జగన్మోహనరావు,కొడాలి రామరాజు, శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ ఈడే మోహన్, గోవాడ శివ, అబ్దుల్ సత్తార్,తూము పద్మజ,పామర్తి సత్తిబాబు, గాదెపూడి నాయకులు రవి, పార్థసారథి,వెంకటేశ్వరరావు సుబ్బారావు, బి. ఏడుకొండలు,నత్త నాగరాజు, పాగోలు భగవన్నారాయణ, కన్న భాస్కరరావు, వి. జనార్ధన్ రావు, కొతవరం గ్రామ నాయకులు మల్లిపెద్ది సుబ్రమణ్యం, యోగేంద్ర, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజీ, చిట్టి వీరరాజు, ఈడే కృష్ణ రావు, యార్లగడ్డ వెంకన్న, పోతూరాజు, పిచ్చి ఈశ్వరరావు, సత్యనారాయణ, కె. శేఖర్ బాబు, తూము శంకర్ రావు, ఎం. నాగన్న పోలిమెట్ల నాయకులు. అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, అట్లూరి గోపాలకృష్ణ, కలపాలి వెంకటేశ్వరరావు, కాటూరి శ్రీనివాసరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి - వ్యవసాయ విస్తరణాధికారి శ్రీధర్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరికాండం తొలిచే పురుగు ఉధృతి పట్ల రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వరి పంటపొలాలను ఆయన శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా ప్రస్తుతం వరి పంట పిలక దశలో ఉందని, ఈ దశలో కాండం తొలిచే పురుగు ( స్టీమ్ బోరర్)ఉధృతి పెరిగే అవకాశం ఉందని అన్నారు.

కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు వరి మొక్క మధ్య కాడలోకి పురుగు ప్రవేశించి నష్టాన్ని కలిగిస్తుందని, పిలక దశలో పురుగు ఆశించినప్పుడు మధ్య కాడ ఎండిపోయి డెడ్ హార్ట్ లక్షణంకనిపిస్తుందని వివరించారు. మొక్కను లాగితే సులభంగా బయటకు రావడం, కాండంలో పురుగు లేదా దాని విసర్జన పదార్థాలు కనిపించడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.

వీటి నివారణకు గానురైతులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు.

పొలాన్ని తరచుగా పరిశీలించి కాండం తొలిచే పురుగు లక్షణాలను తొలుత గుర్తించాలని సూచించారు.

పొలంలో ఎకరానికి మూడు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని పర్యవేక్షించాలని ఆయన అన్నారు.

పురుగు మందులను అవసరానికి మించి లేదా విచక్షణారహితంగా పిచికారీ చేయకూడదని వివరించారు.

పొలంలోఅధికంగా నత్రజని ఎరువులు వాడకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటించాలని కోరారు.

నాటు వేసిన తర్వాత 15-20 రోజుల మధ్యలో కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు లేదా కార్టాప్ హైడ్రాక్లోరైడ్ 4జి గుళికలు 8 కేజీలు లేదా క్లోరంట్రానిలిప్రోల్ 4జి గుళికలు 4 కేజీలు ఎకరానికి వేసుకోవాలని తెలిపారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే కార్టప్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రా/ఎకరానికి లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మి.లీ.ఎకరానికి లేదా ఐసోసైక్లోసీరమ్ 120 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసుకున్నట్లయితే చాలా వరకు ఉధృతిని అరికట్టవచ్చని సూచించారు. రైతుల అప్రమత్తంగా వ్యవహరించే చీడపీడల నుండివరిచేనులనుకాపాడుకోవాలనిసూచించారు.

కార్యక్రమంలో రైతులు వట్టిపల్లి రవీందర్ రెడ్డి, తాటిచెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కొరకు 30 సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు

ట్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026





మాచర్ల: పట్టణంలో ప్రజల భద్రత హేతువుగా 30 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని పోలీస్ వర్గాలు ప్రకటించాయి. ద్విచక్రవాహనాల చోరీ, దొంగతనాలు, నేరాల నిర్వహణలను అరికట్టడానికి మరియు ప్రధాన కూడళ్లలో ప్రజల భద్రత పెంపొందించడానికి ఈ కొత్త మంత్రిక చర్య అమలులోకి తెస్తున్నట్టు చెప్పారు.

ఇప్పటికే పట్టణంలోని ముఖ్యమైన మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు మరియు జనంగా చేరే తరచూ ఉండే స్థలాలలో కెమెరాల యొక్క స్థలల నిర్ణయాలు జరిగినబట్టి త్వరలోనే విభాగంగా ఇన్‌స్టాల్ పని ప్రారంభమవుతుందని పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ వెల్లడించారు. "నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కార్యక్రమంలో భాగంగా ఈ సీసీటీవీ వ్యవస్థ ద్వారా గమనింపు పెంచి, సంఘటనలకు తక్షణ స్పందన ఇచ్చే విధంగా అమలు చేస్తాం" అని అధికారులు చెప్పారు. పట్టణ ప్రజల నుంచి సహకారం కోరుతూ, అనుమానాస్పదవ్యక్తులపైసమాచారాన్ని పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.

స్థానికవాసుల సూచనలు, కెమెరాల ఉచిత గమనింపు ద్వారా సంఘటిత సంఘటనలను శీఘ్రతా గుర్తించడం, దోషులను గణనీయంగా తగ్గించడంలో పెద్ద సహాయమవుతుందని పేర్కొన్నారు. అలాగే సోషల్‌మీడియా ద్వారా ప్రబలంగా ప్రచారం చెందుతున్న 'గోలుసు కట్టు' (చెన్నిపట్టుబట్టే) ఫ్లాట్‌ఫార్మ్ లాంటి యాప్స్కు సంబంధించిన మోసాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ఆన్‌లైన్ లో ముందుగా యాప్ అప్డేట్ చేయడాన్ని మనకధికారి చేసినట్టు చూపించి, తక్షణంలో కొంత నగదును వచ్చేలా చూపిస్తారని, తర్వాత ఆ యాప్ ద్వారా వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుని బానిస-లైక్ మోసగించడం జరిగిందని పోలీసులు అన్నారు. కావున:అనుమానాస్పద యాప్స్ ఇన్‌స్టాల్ చేసేముందు విశ్వసనీయత పరిశీలించండి.

లింక్స్ లేదా తొందరపడే పిలిచే సందేశాలపై క్లిక్ చేయవద్దు. తెలివైన పాస్‌వర్డులు వాడండి, ఏపీ ఐడీ/బ్యాంక్ వివరాలు ఎప్పుడూ ఇవ్వవద్దు.

ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయేముందు పరిచయులకోసం అధికారిక వెబ్‌సైట్ లేదా అప్రమేయం చూసి నిర్ధారించుకోండి.

మోసం జరిగిన సంఘటన ఉంటే వెంటనే జిల్లా పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయండి.

పట్టణ పోలీసులు మరియు స్థానిక అధికారులు ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలు సమీప కాలంలో విడుదల చేస్తారని, ప్రజల సహకారం ముఖ్యమని మరోసారి ఆకాంక్షించారు.

## మంచిర్యాల జిల్లా సబ్-రిప్రెసెంటివ్ ఎంపికైన జన్నారం ఎస్ఐకు ఘన సన్మానం

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

మంచిర్యాల జిల్లా రిప్రెసెంటివ్ గా ఎంపికైన జన్నారం సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గారిని పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జన్నారం మండల అధ్యక్షులు కొండుకూరు ప్రభుదాసు, క్రిస్టియన్ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు పాస్టర్ షాలేమ్ రాజు, పాస్టర్ పురుషోత్తం, పాస్టర్ సామేల్, పాస్టర్ సుభాష్, ఆదర్శ ఫౌండేషన్ అధినేత లింగంపల్లి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన ఎస్ఐ నీ శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి ప్రజలకు మరింత



మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడలు క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనం: కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్




త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

దేశానికి గౌరవం తెచ్చే ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక వందనాలు తెలియజేస్తూ, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ప్రజలకు, క్రీడాకారులకు జాతీయ క్రీడా దినోత్సవ (ఆగస్టు 29) శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు కేవలం వినోదానికే కాకుండా వ్యక్తిగత వికాసానికి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

సమాజానికి పునాది: క్రీడలు మనుషులలో క్రమశిక్షణ, పట్టుదల మరియు ఐక్యమత్యాన్ని నేర్పుతాయి. ఆరోగ్యవంతమైన సమాజానికి క్రీడలే ప్రధాన పునాది.

క్రీడాకారులకు నివాళి: దేశ కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో నిలబెడుతున్న క్రీడాకారుల కృషి ఎనలేనిదని, వారి శ్రమ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని మరియు క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.

## అండర్‌గ్రౌండ్ కేబుల్ గుంతలను పూడ్చి షాపుల ముందు మట్టి దిబ్బలు, రాళ్లు తొలగించాలని వినతి.

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026



గౌరవనీయ మధిర మున్సిపల్ చైర్పర్సన్ మరియు కమిషనర్ తెలియజేయునది .మధిర ఆర్ వి కాంప్లెక్స్ ప్రక్కన ఉన్న షాపుల ముందు అండర్ గ్రౌండ్ కేబుల్ కొరకు తీయబడిన గుంటలను పూడ్చడంలో జరిగిన అలసత్వం గురించి

మా షాపులు ముందు చాలా శుభ్రంగా చేయబడినటువంటి చదునైన ప్రదేశాలను అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం కోసం గుంటలు తీసి వాటిని పూడ్చే క్రమంలో షాపులు ముందు దిబ్బలు దిబ్బలుగా మట్టి కుప్పలు అలాగే పెద్ద పెద్ద రాళ్ళను వదిలివేయడం జరిగింది దీని ద్వారా షాప్ ముందుకు వచ్చే కస్టమర్లు బండ్లు నిలుపుకునే దానికి అవకాశం లేక రోడ్డుపై పెడితే ముందుగా వచ్చే బస్సులు మరియు వెహికల్స్ కు ఇబ్బందికరంగా ఉంది అలాగే షాప్ ముందుకు వచ్చేదానికి కస్టమర్స్ ఇబ్బంది పడుతున్నారు కావున షాపులు ముందర ఉన్న మట్టి దిబ్బలను అలాగే పెద్ద రాళ్లను మరియు గుంతలను చదును చేయించి మా యొక్క సమస్యను పరిష్కరించి సహకరించగలరని మనవి.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ మరియు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026




మధిర: స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెక్రటరీ & కరస్పాండెంట్ బి. అంజన్ బాబు చేతుల మీదుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

అర్పించారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పి.డి. ప్రవీణ్ కుమార్ తదితరులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మేజర్ ధ్యాన్ చంద్ గారి జీవితం, క్రీడా ప్రస్థానం, హాకీ రంగానికి ఆయన చేసిన సేవలు, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావం గురించి వివరించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలియజేశారు.అదేవిధంగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలిపారు.

## భూసారం కాపాడితేనే సుస్థిర సాగు

**- రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ**

**- రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

నందిగామ మార్కెట్ యార్డులో శనివారం రైతులకు సేంద్రియ ఎరువులను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మార్కెట్ యార్డు పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి రైతులకు ఎరువులు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ :

సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరగడంతో పాటు సూక్ష్మజీవుల అభివృద్ధి, పంటలకు అవసరమైన పోషకాల లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. రసాయన ఎరువులపై అధిక ఆధారపడకుండా, భూసార పరీక్షల



ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగంతో సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని సూచించారు.

మన భూమిమన బాధ్యత" అనే స్ఫూర్తితో వ్యవసాయ భూముల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

ప్రథమ సెమిస్టర్ విద్యార్థులకు ఉచిత తెలుగు అధ్యయన సామగ్రి పంపిణీ మధిర: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి సభాధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం, తెలుగు సాహిత్య ప్రాధాన్యత, తెలుగు భాష పరిరక్షణ మరియు అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర గురించి ప్రసంగించారు. విద్యార్థులు తెలుగు




భాష పట్ల అభిమానం పెంపొందించుకొని, దైనందిన జీవితంలో తెలుగును విస్తృతంగా వినియోగించాలని సూచించారు.తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రథమ సెమిస్టర్ విద్యార్థులకు తెలుగు సబ్జెక్టుకు సంబంధించిన అధ్యయన సామగ్రిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.

విద్యార్థులు తెలుగు భాష, సాహిత్యంపై మరింత ఆసక్తి పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ,అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, పి. లక్ష్మీనారాయణ, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో హత్య కేసు ఛేదన..

## నలుగురు నిందితుల అరెస్ట్ కర్ర, సెల్‌ఫోన్ సహా కీలక ఆధారాలు స్వాధీనం.

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

తేదీ 11-08-2026 న ఆత్కూరు రోడ్డులో, పివిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న కాసర్ల వెంకటేశ్వర రావు బ్రిక్స్ కంపెనీ కి వెళ్ళు బండ్ల దారి నందు ఒక వ్యక్తిని చంపిన విషయం లో మదిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 144/2026, బిఎన్ఎస్ స్సెక్షన్ 103(1) గా కేసు నమోదు చేయబడింది. అట్టి చనిపోయిన వ్యక్తి పేరు ఎండి. తాలీమ్ సన్ ఆఫ్ అల్ రాజా, 45 సం:లు, ముస్లిం, వృత్తి: టైలర్, r/o గట్టయ్య సెంటర్, ఖమ్మం, నేటివ్: సదాతూర్ పైగంబర్పూర్ కొలువా, ముజఫర్పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

29/8/26 హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది,

నిందితుల వివరాలు:

1) గద్దల జమలయ్య @ ఏపోబు సన్ ఆఫ్ వెంకటేశ్వర్లు, 33 సం:లు, ఎస్సీ- మాదిగ, ట్రాక్టర్ డ్రైవర్ r/o పెద్ద కొమెర గ్రామము, గంపలగూడెం మండలము, ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్. 2) గుంజి రాములమ్మ, (వైఫ్ ఆఫ)గుంజ అంజయ్య @ టాగూర్, 40 సం:లు, వడ్డెర, కూలి, ఆర్/ఓ

గుంటుపల్లి గోపవరం గ్రామం, ఎర్రుపాలెం మండలం.నేరం జరిగిన విధానము: పైన తెలిపిన నిందితులు కాసర్ల వెంకటేశ్వర రావు బ్రిక్స్ కంపనీ నందు పని చేసుకుంటూ ఉంటున్నారు. తేది 10-08-2026న రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో, నిందితులు అట్టి బ్రిక్స్ కంపని వద్ద ఉండగా, ఆ సమయంలో పైన



పేర్కొన్న చనిపోయిన వ్యక్తి అక్కడకు వచ్చి, గుంజ రాములమ్మతో అసభ్యకరంగా ప్రవర్తించినాడు, దాంతో గద్దల జమలయ్య ఆ వ్యక్తిని చంపాలని, ఆ వ్యక్తిని కర్రతో పలుమార్లు కొట్టగా అతను అక్కడ చనిపోయినాడు.అనంతరం రాములమ్మ అక్కడ చనిపోయిన వ్యక్తి మొబైల్ ఫోన్ను తీసుకుని, తర్వాత ఇద్దరు కలసి అతని మొబైలు ఫోన్ మరియు అతనిని కొట్టి చంపిన కర్ర తీసుకుని జలుగుమాడు లోని గదికి తీసుకువెళ్లి వాటిని దాచిపెట్టినారు.

నిందితులు ఆ వ్యక్తిని తాము కొట్టి చంపిన విషయం గురించి ఆ రాత్రి తమ ఓనర్ అయిన కాసర్ల వెంకటేశ్వర రావు కి చెప్పగా, అతను మరియు అతని పెద్దల్లుడు పేరయ్య లు వారిలో ఈ విషయం ఎవరికి చెప్పవద్దు మీరు ఎటైనా వెళ్ళండి అని, అలానే వారు కొట్టి చంపిన కర్రను పోలీసులకు దొరకకుండా దాచిపెట్టమని వారికి చెప్పినారు, పేరయ్య, నిందితుడు జమలయ్య ఫోన్ కాల్ లిస్ట్ నుండి వాళ్ళకు జమలయ్య చేసిన వాళ్ళ నెంబర్లను డిలిట్ చేసినాడు.కాసర్ల వేంకటేశ్వర రావు మరియు పిరయ్య లు ఇద్దరు కూడా హత్య జరిగిన విషయం తెలిసి కూడా, పోలిస్ వారికి చెప్పకుండా, నిందితులను పారిపొమ్మని, సాక్ష్యాధారాలు దొరకకుండా చేయమని చెప్పి, అలాగే ఫోన్ లో కాల్ లిస్ట్ డిలేట్ చేసి సాక్ష్యం లేకుండా చేసినందుకు గాను వారిద్దరిని ఈ కేసులో నిందితులుగా చేర్చడం జరిగింది.స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: 1) మృతున్ని కొట్టి చంపిన కర్ర, 2) మృతుని సెల్ ఫోన్, 3)రక్తపు మరకలు అంటిన నిందితుడి బట్టలు మరియు 4) నిందితుడి సెల్ ఫోన్.కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

ఏసిపి, వైరా

## బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించేందుకు చర్యలు చేపడుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు కుట్టు వృత్తిని ఉపాధిగా మార్చుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించే అవకాశం కల్పిస్తున్నారు.

తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,000 కుట్టు మిషన్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాలు ఉండగా, ఒక్కో నియోజకవర్గం నుంచి 1,000 మంది మహిళలను ఎంపిక చేయనున్నారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ సుమారు రూ.12 వేలుగా పేర్కొన్నారు.

ఈ పథకానికి 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ



మహిళలు అర్హులుగా పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథ మహిళలు, మేరు/మేర కమ్యూనిటీ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని సూచించారు.

అర్హత కలిగిన వారు తెల్ల రేషన్ కార్డుతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం ఉంటుంది. కుట్టు శిక్షణలో నైపుణ్యం ఉన్నవారికి, ప్రాథమిక అక్షరాస్యత కలిగిన మహిళలకుప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తులను ఎంపీడీవో, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ పరిశీలిస్తారు. అర్హులైన దరఖాస్తుదారుల జాబితాను జిల్లా స్థాయి అధికారులకు పంపించి, కలెక్టర్ ఆధ్వర్యంలో తుది ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని అధికారులు కోరారు.

## మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన సదస్సు.

## పునాదిపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలకు నవజీవన్ బాల భవన్ వర్క్‌షాప్.

త్రై నెట్ న్యూస్। 29,ఆగస్టు 2026

యువతభవిష్యత్తునుదెబ్బతీస్తున్నమాదకద్రవ్యాల వినియోగం, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు పిలుపునిచ్చారు. కంకిపాడు మండలం

పునాదిపాడు అంగన్‌వాడీ సెంటర్‌లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఉప్పులూరు సెక్టార్‌కు చెందినఅంగన్‌వాడీ కార్యకర్తలకు మాదకద్రవ్యాలు మరియు సోషల్ మీడియా దుర్వినియోగంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం యువత విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా వారిని నేరాల వైపు మళ్లించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



అదేవిధంగా మితిమీరిన సోషల్ మీడియా వాడకం వల్ల మానసిక సమస్యలు, ఆన్‌లైన్ గేమింగ్, సైబర్ వ్యసనాలు, ఆన్‌లైన్ జూదం వంటి ముప్పులు పెరుగుతున్నాయని తెలిపారు. చిన్నారులు, యువతలో ప్రవర్తనా మార్పులను ముందుగానే గుర్తించి తగిన మార్గదర్శకత్వం చేయాలని, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే వ్యసనాల నిర్మూలన సాధ్యమని పేర్కొన్నారు.

ఉచిత కౌన్సెలింగ్ మరియు చికిత్స సేవలు:

నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వ్యసనాలతో బాధపడుతున్న విద్యార్థులు, యువత కోసం నూజివీడు మండలం పొలసానపల్లిలోని 'బోస్కో డీ-అడిక్షన్ సెంటర్', విజయవాడ పెజ్జోనిపేటలోని 'నీతోడు మానసిక వికాస కేంద్రం' ద్వారా ఉచిత కౌన్సెలింగ్, చికిత్స అందిస్తున్నామని తెలిపారు. సహాయం అవసరమైన వారు 94904 92020 నంబరును సంప్రదించాలని సూచించారు.

గ్రామీణ స్థాయిలో వ్యసనాల నివారణకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అంగన్‌వాడీ సూపర్వైజర్ షేక్ రెహనా బేగం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పులూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

శనివారం రేవల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బోర్ల బీమయ్య కుమార్తె కుమారి ప్రశాంతి వివివాహవేడుకకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.. బుద్ధారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు లచ్చిగౌడ్ సోదరుడు నాగరాజ్ గౌడ్డ రోజా కుమార్తె తులసి ప్రధాన వేడుకకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధువును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జడ్పీటీసీ బీమయ్య, శివరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రయ్య, కురుమయ్య రెడ్డి, వెంకటేష్ గ్రామ



సర్పంచ్ శేఖర్ గౌడ్, వెంకటస్వామి, విజయ్ గౌడ్, తిరుపతయ్య వెంకట సాగర్,త నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## వన సంరక్షణ మన అందరి బాధ్యత

## చెట్టు నాటుదాం- పర్యావరణా న్ని కాపాడుదాం



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

గంగారం మండలం: కొడిసెల మిట్ట గ్రామపంచాయతీ పందెం గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన (సర్పంచ్) బచ్చుల లక్ష్మణరావు, రానున్న తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడానికి వీరి వీరిగా మొక్కలు నాటాలని పచ్చదనం కోసం, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం కోరకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక్క మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది చింత రఘు, బచ్చుల నరేష్, పూనెం పద్మ, ఉమా, అన్నపూర్ణ, సంకీర్తన తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

## భరత్ రెడ్డికి ఉత్తమ మండల కార్యదర్శి అవార్డు..

## హెచ్ఎం మహేష్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్న ఇద్దరిని వాడ్గావ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తానూరు మండలానికి చెందిన మండల కార్యదర్శిల సంఘం ట్రెజరర్ భరత్ రెడ్డి ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అదేవిధంగా తానూర్ మండలంలోని వాడ్గావ్ గ్రామానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయుడు మహేష్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం వాడ్గావ్ గ్రామపంచాయతీ సర్పంచ్ గోవిందరావు పటేల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు అవార్డు గ్రహీతలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలను అభినందిస్తూ మరింత బాధ్యతతో



ప్రజలకు, విద్యార్థులకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు, అధికారులు, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉద్యాన ఢ పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, యాస్మిన్ భాషా, ఐ ఏ ఎస



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు లాభదాయకం పంట మార్పిడితో అధిక ఆదాయంఆయిల్ పామ్, ఉద్యాన, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు శనివారం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, సంచాలకులు, యాస్మిన్ భాషా, ఆయిల్ పామ్ సాగు పై రాష్ట్ర వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఆదయాన్నిచ్చే ఆయిల్ పామ్ తో పాటు అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, నూతన పంటలైన కోకో, కొబ్బరి, వక్క, అవకాడో, తదితర పంటల సాగు లక్ష్యాలను పంట మార్పిడి ద్వారా సాధించాలని తెలిపారు. ఆయిల్ పామ్ తో పాటు ఉద్యాన పంటలు, మల్బరీ విస్తీర్ణాన్ని పెంచాలని తెలిపారు. రైతులకు నిత్యం సాగులో మెళకువలు తెలుపుతూ రాయితీలు అందించాలని ఆదేశించారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి.

ఈ వీడియో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, ఉద్యాన అధికారులు ఆర్. శాంతి ప్రియ, ఎ. జె. శాంతి ప్రియదర్శిని, యం. స్రవంతి, టిజి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ సేవా కార్యక్రమం వైభవంగా జరిపిన జూనియర్ అసిస్టెంట్ పెడివల్లి నరసయ్య



ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026



జగిత్యాల జిల్లా,కోరుట్ల పట్టణం లో వేంకటేశ్వర స్వామి దేవాలయము లో ఈ రోజు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 6-30 గంటలకు గరుడ సేవ కార్యక్రమం వైభవంగా జరిగినది. శ్రీదేవి భూదేవి సమేతంగా వేంకటేశ్వర స్వామి గరుడ వాహనంపై పుర వీధుల గుండా వెళ్ళి భక్తులకు దర్శనం ఇవ్వగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ భక్తిని చాటుకున్నారు. నేటి గరుడ సేవ కార్యక్రమానికి పట్టణానికి చెందిన శ్రీ మచ్చ బుచ్చిబాబు - కవిత దంపతులు కైంకర్య దాతలుగా ఉన్నారు. గరుడ సేవ కార్యక్రమం ఆలయ పూజారి బీర్నంది నరసింహచారి వైదిక నిర్వహణ లో జరిగింది

ఇట్టి కార్యక్రమం లో ఆలయ మాజీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, మాజీ ధర్మకర్తలు: నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికే రాములు, చిలువెరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ మరియు ఈ ఓ యం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, కౌన్సిలర్ శ్రీమతి పుప్పాల ఉమాదేవి - ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## షేక్ బషీర్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి!

## రైతుగా.. కార్యకర్తగా.. మైనార్టీ యువ నాయకుడిగా ప్రజల మధ్యే ఉంటూ సేవలు। పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడికి గుర్తింపు ఇవ్వాలని కుబీర్ మండల కాంగ్రెస్ కార్యకర్తల డిమాండ్చేస్తున్నారని

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

రైతుగా తన జీవనాన్ని కొనసాగిస్తూనే.. మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న కుబీర్ మండల స్థానిక నాయకుడు షేక్ బషీర్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన బషీర్.. ప్రజల మధ్య ఉంటూ రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మైనార్టీ యువ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

రైతు కుటుంబం నుంచి రాజకీయ ప్రస్థానం

షేక్ బషీర్ స్వయంగా రైతుగా ఉంటూ రైతుల కష్టాలు, సాగునీటి సమస్యలు, రుణాలు, ప్రభుత్వ పథకాల అవసరాలను దగ్గరగా తెలుసుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు.

రైతుగా ఎదుర్కొనే సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. దీంతో రైతులు, పేదలు, సామాన్య ప్రజలతో ఆయనకు నిత్యం సంబంధాలు కొనసాగుతున్నాయని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

11 ఏళ్ల పాటు వీఎస్ఎస్ చైర్మన్‌గా సేవలు

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సహకారంతో షేక్ బషీర్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అటవీ శాఖకు సంబంధించిన వీఎస్ఎస్ కుబీర్ మండల చైర్మన్‌గా సుమారు 11 సంవత్సరాల పాటు పనిచేసి అటవీ ప్రాంతాలు, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు.

కుబీర్ మండలంలోని డోడారన్న గ్రామపంచాయతీ సర్పంచ్‌గా రెండుసార్లు ఎన్నికై గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఎంపీటీసీగా కూడా ప్రజల మద్దతుతో విజయం సాధించారు. అప్పటి ఎమ్మెల్యే వేణుగోపాల్ చారి హయాంలోనూ మండల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు.

**రోడ్లు.. చెక్‌డ్యామ్‌లు.. చెరువు కోసం కృషి**

సర్పంచ్, ఎంపీటీసీగా ఉన్న సమయంలో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, చెక్‌డ్యామ్‌ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు బషీర్ కృషి చేసినట్లు స్థానికులు తెలిపారు. డోడారన్న గ్రామపంచాయతీ శివారులో చెరువు మంజూరు చేయించేందుకు కృషి చేసి



రైతులకు పంట సాగుకు నీటి వసతి కల్పించడంలో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.

**ప్రజా సమస్యలే ప్రథమ ప్రాధాన్యం**

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి బషీర్ కృషి చేస్తున్నారని కార్యకర్తలు చెబుతున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, కుట్టు మిషన్, కార్పొరేషన్ రుణాలు, బ్యాంకు సమస్యలు తదితర అంశాల్లో ప్రజలకు సహకరిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

**ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలతో గ్రూపు రాజకీయాలు..**

ముధోల్ తాలూకా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డి, వేణుగోపాల్ చారి వంటి సీనియర్ నాయకులు ఉండటంతో వారి వారి అనుచర వర్గాల మధ్య రాజకీయ ప్రభావం, గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

అయితేఇలాంటి పరిస్థితుల్లోనూ కుబీర్ మండలంలో పార్టీ కార్యకర్తలను ఐక్యంగా ఉంచుతూ, వ్యక్తిగత వర్గ రాజకీయాలకు అతీతంగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకుడిగా షేక్ బషీర్ ముందుకు సాగుతున్నారని కార్యకర్తలు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న అభ్యర్థుల విజయానికి కార్యకర్తలను సమన్వయం చేసి పనిచేయించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని తెలిపారు.

పదవుల కోసం కాదు.. పార్టీ కోసం పని

తనకు పదవి రావాలనే ఉద్దేశం కంటే పార్టీ బలోపేతమే లక్ష్యంగా షేక్ బషీర్ పనిచేస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు. మండలంలోని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన యువ నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూప్రజలతోనిరంతరమమేకమవుతున్నారని తెలిపారు.పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఎప్పుడు?కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కార్యకర్తలు కోరుతున్నారు. వర్గ రాజకీయాలకు అతీతంగా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మండల స్థాయి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీ కోసం ఎవరు ఎంతకాలంగా పనిచేస్తున్నారు, ప్రజల్లో ఎవరి సేవలు ఎలా ఉన్నాయి అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని నామినేటెడ్ పదవులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పీఏసీఎస్.. మార్కెట్ కమిటీ పదవుల్లో అవకాశం ఇవ్వాలి**

ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా పనిచేస్తూ, రైతులతో నిత్యం మమేకమై, పార్టీ కార్యకర్తలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్తున్న షేక్ బషీర్‌కు పీఏసీఎస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ వంటి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కుబీర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. రైతుగా రైతుల సమస్యలు తెలిసిన నాయకుడికి రైతు సంబంధిత సంస్థలో బాధ్యత అప్పగిస్తే మరింత సమర్థవంతంగా సేవలందించే అవకాశంఉంటుందనివారుఅభిప్రాయపడుతున్నారు.

**"బషీర్‌కు పదవి ఇస్తే కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చినట్టే"**

ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తూ, ప్రజల మధ్య అందుబాటులో ఉంటున్న షేక్ బషీర్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వడం ద్వారా కేవలం ఒక నాయకుడికి మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్నకార్యకర్తలందరికీప్రోత్సాహంలభిస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు.

రైతుగా ప్రజల కష్టాలను తెలుసుకుంటూ.. కార్యకర్తగా పార్టీని బలోపేతం చేస్తూ.. మైనార్టీ యువ నాయకుడిగా ప్రజల మధ్య ఉంటున్న షేక్ బషీర్ సేవలను గుర్తించి నామినేటెడ్ పదవితో న్యాయం చేయాలని కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూభారతి చట్టం ద్వార వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి

## నూతనకల్ లో 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ

**రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నిటీని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలుఇస్తాం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ట్రై నెట్ న్యూస్, 29,ఆగస్టు 2026

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నిటీని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

శనివారం అయన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాల లోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో తాతలనాటి నుండి వస్తున్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తున్నామన్నారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపికచేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని,వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీలేని భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తామన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల అప్పును తమ ప్రభుత్వం పై మోపినప్పటికీ తలతాకట్టుపెట్టైనా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అపకూడదన్నదే తమ ఉద్దేశమని, సంక్షేమ కార్యక్రమాలు కుంటు పడకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే రైతులకు కూడా న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నదని





అన్నారు.

గడచిన రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో మహిళలకు 63 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని, రానున్న రెండున్నర ఏళ్లలో కూడా అంతే రుణాలు ఇస్తామని ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, సన్నబియ్యం, రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత తమదేనని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని,హైద్రాబాద్ లో కోట్ల రూపాయల విలువచేసే భూములలో ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి మొదటి విడత 3500,రెండో విడత 2000 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మూడవ ,నాలుగో విడతల్లో కూడా ఇస్తామని, ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వెల్లడించారు

. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని అన్నారు. భూమికి హక్కు ఉంటే రైతుకు ధైర్యం ఉంటుందని, రైతులకు రైతు భరోసా, రైతుబంధు, భీమా, ఇతర లబ్ది చేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హైవే రోడ్లను నిర్మిస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లను వేస్తామని తెలిపారు. ప్రజలకు సన్నబియ్యం, రైతు భరోసా, రైతుబంధు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థితులలో ఆపమని,ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిసెలేని తెలంగాణగా మారుస్తామని అన్నారు.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన అని,గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ రైతుల సమస్యలు పట్టాల పంపిణీతో ఇప్పుడు పరిష్కారం అయ్యాయని, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ప్రజలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60 సంవత్సరాల సమస్య తీర్చినందుకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. పట్టాల పంపిణీతో రైతులు వారి భూములకు హక్కుదారులు అయ్యారని, గతంలో కేంద్రంలో ఉన్న తమ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత తమకే దక్కిందని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని, భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని ,భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ దేశంలో సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత కూడా అంతకుముందు ఉన్న వివిధ కారణాలవల్ల పట్టాలు రాని వారు రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, రుణాలు, విత్తనాలు వంటివి రాక అనేక ఇబ్బందులు పడ్డారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీటి పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా నూతనకల్ మద్ధిరాల మండలాలలోని 15 గ్రామాలలో 3000 ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని , సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని ,ఈ రెండు మండలాలలో 1060 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్టు వెల్లడించారు.

రాష్ట్ర రెవెన్యూ,సిసి ఎల్ ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వేస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ ,ఆర్డీవోలు, తహసిల్దారులు,రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న,డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్మన్లు,వైస్ చైర్మన్లు,వివిధ మండలాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# క్రీడా స్ఫూర్తితో హాలియాలో ఘనంగా క్రీడా దినోత్సవం






నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్

హాలియా: హాకీ దిగ్గజం, భారత హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీ పరిధిలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. హాలియా బస్టాండ్ నుంచి ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీని శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత వంటి లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.

కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, సిహెచ్ డొమినిక్, రాంబాబు, మండల అధ్యక్షులు బుయ్య పరమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మంగ్య నాయక్, అనిల్, కిరణ్ కుమార్, పర్వతాలు, పరమేష్, నయూం, సీనియర్ క్రీడాకారులు ఎండి అన్వర్ ఖాన్, కోటేష్, పిల్లి నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాలలో విద్యాబోధన తీరు మారాలి

## -త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి



హైదారాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :

విశ్వవిద్యాలయాలలో నిష్క్రియాత్మకమైన కోర్సులకు విద్యార్థి అభిరుచి కలిగిన మరేతర కళను జోడించి కోర్సులను రూపొందించాలని వాటికి అధునాతన, సాంకేతిక పద్ధతుల ద్వారా బోధనను కొనసాగించాలని త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి సూచించారు. శనివారం తెలుగు వర్సిటీలో దివంగత మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం మాతృభాషా దినోత్సవాన్ని, 2026 సంవత్సరపు సంస్కృతి పురస్కార ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ లలితకళల ద్వారా విద్యార్థి జీవితాన్ని అనుసంధానిస్తూ లోకజ్ఞానాన్ని అందించే విధంగా సాంకేతిక విద్యాపాఠ్యప్రణాళికలను తెలుగు విశ్వవిద్యాలయంరూపొందించాలని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డా. కె.వి.రమణాచారి మాట్లాడుతూ, రాజకీయమంటే ప్రజాసేవనే అని ప్రగాఢంగా నమ్మే నిస్వార్థపూరిత నిజమైన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని గుర్తు చేశారు. అవనిగడ్డ శాసన సభ్యులు డా. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ..దేశంలో అనేకప్రాంతాల్లో తెలుగువారు అత్యున్నత స్థానంలో ఉన్నారని వారందరూ తనదైన శైలిలో తెలుగు భాషా సంస్కృతులను కాపాడుతున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనం00ళీళీతంరం మండలి వెంకట కృష్ణారావు పేరిట నెలకొల్పిన సంస్కృతి పురస్కారాన్ని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి

పూనె ఆంధ్రసంఘం సలహాదారు తిరువలూరి వంగీపురం శ్రీనివాస్ కు ఇరవై అయిదువేల నగదు పారితోషికంతో పాటు ప్రత్యేక జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షత వహించారు.

# రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా,తెలుగు భాష దినోత్సవాల

## సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం





ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :

జాతీయ క్రీడా,తెలుగు భాష దినోత్సవాల సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను,తెలుగు పండితులను శాలువా మెమొంటోలతో సన్మానించారు. అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్, దాసరి గంగాధర్,బందెల శ్రీనివాస్, తాటిపాముల శ్యామ్, దేవేందర్ల సహకారంతొ పదిహేను వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన చంద్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం .ధ్యాన చంద్ ప్రతిభావంతులు మైదానంలో మెరువాలన్న మనలాంటి విద్యార్థులు మెరుగుపడాలన్న మూల స్తంభం వ్యాయామ ఉపాధ్యాయులు ఎండానక వాననక మనతో నిలబడి క్రీడా విద్యార్థులు ప్రతిభను గుర్తించి ఛాంపియన్లుగా మార్చడానికి వారు పడే శ్రమ అమూల్యమైనవని అన్నారు.తెలుగు భాష ప్రాముఖ్యత తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేష్,తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తదితరులను సన్మానించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్ మురళి గౌడ్ మ్యకల రమేష్ బత్తిని భూమయ్య దాసరి గంగాధర్ మచ్చ శేఖర్ ఆడేపూ రాంప్రసాద్ కురుమ సుదర్శన్ రెడ్డి బాలే నిఖిల్ సాంబార్ శ్రీను పులి రమేష్ సామల సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు

# భూపతిపూర్ రాజేష్,108 అత్యవసర సేవకు ఆటంకం రాయికల్ పోలీసులకు ఫిర్యాదు

ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజేష్ పలుమార్లు 108 అత్యవసర సేవకు అనవసరంగా కాల్స్ చేసి సేవలకు భంగం కలిగిస్తున్నట్లు అధికారులు తెలిపారు, ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ శనివారం ఉదయం మరోసారి 108కి కాల్ చేయడంతో జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ భూమా నాగేందర్ ఆదేశాల మేరకు ఈఎంటి మల్లేష్ రాయికల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు ఈ విషయమై మల్లేష్ మాట్లాడుతూ అత్యవసర సేవలకు ఉపయోగించే మాలాంటి




సిబ్బందిని విధులకు ఆటంకం కల్పిస్తున్నాడని అని అన్నారు రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు

# ఉప్పులూరులో రీ-సర్వేకు రైతులు సహకరించాలి

## తహసీల్దార్ రాంప్రసాద్ రాజు

ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :

ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే ప్రాజెక్టుకు సంబంధించిన గ్రామసభ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల తహసీల్దార్ మంతెన రాంప్రసాద్ రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మంతెన రాంప్రసాద్ రాజు మాట్లాడుతూ గతంలో సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్ది రైతులకు తప్పులు లేని పాస్ బుక్కులు అందించడమే రీ-సర్వే ముఖ్య ఉద్దేశమని అన్నారు.దీనివల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి రైతు తమ భూముల వద్ద ఉండి రీ-సర్వే సిబ్బందికి సహకరించి, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరారు.డిప్యూటీ తహసీల్దార్ కునపరాజు సూర్యనారాయణ రాజు, మాట్లాడుతూ.రైతులు తమ భూములకు సంబంధించిన పాత పత్రాలు, ఆధార్ కార్డులు




సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ గ్రామసభలో మండల సర్వేయర్ రత్నకుమారి, వీఆర్వోలు అప్పలాచార్యులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అంజలి, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మణికుమార్ క్రికెట్ క్లబ్‌కు 5 వికెట్ల విజయం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మణికుమార్ క్రికెట్ క్లబ్, న్యూ స్టార్స్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.ప్రతీక్ రాజనేని, కనుకుంట్ల శేఖర్ బాబు, కొంగరి శ్రీ విధాత్, వేదాస్ వురాడి అద్భుతమైన సమష్టి ప్రదర్శనతో మణికుమార్ క్రికెట్ క్లబ్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.టాస్ గెలిచిన న్యూ స్టార్స్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 47.5 ఓవర్లలో 135 పరుగులకు ఆలౌటైంది. మణికుమార్ క్రికెట్ క్లబ్ బౌలర్లలో ప్రతీక్ రాజనేని 8.5 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టగా, కనుకుంట్ల శేఖర్ బాబు 10 ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించారు.136 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మణికుమార్ క్రికెట్ క్లబ్ 39.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 138 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. కొంగరి శ్రీ విధాత్ 100 బంతుల్లో 4 ఫోర్లతో 37 పరుగులు చేయగా, వేదాస్ వురాడి







54 బంతుల్లో 6 ఫోర్లతో 32 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో మణికుమార్ క్రికెట్ క్లబ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు, మణికుమార్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి కృష్ణ చతుర్వేదుల, క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి ప్రాతూరి లక్ష్మీ ప్రియదర్శిని జట్టు సమష్టి కృషిని అభినందించారు. మణికుమార్ క్రికెట్ క్లబ్ సంయుక్త కార్యదర్శి చతుర్వేదుల రవితేజ్ క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు.

# రాబోయే సంవత్సర కాలంలో వివాదరహిత భూములకు పట్టాలు అందజేస్తాం

సూర్యాపేట, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29:

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వివాద రహిత భూములన్నిటీని (ప్రతి అంగుళం) సర్వే చేసి భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న 15 గ్రామాల లోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. సాగు చేసుకుంటున్న భూములకు ఏళ్ళ తరబడిగా పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దాని ద్వారా వివాద రహిత భూములన్నింటికీ పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి నిజమైన ఆసాములకు హక్కు పత్రాలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని, వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రానున్న సంవత్సరకాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీలేని భూములకు, భూములున్న ఆసాములు అందరికీ పట్టాలిస్తామని




పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాలు ఇవ్వలేదని, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 5500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మూడవ, నాలుగో విడతల్లో కూడా ఇస్తామని ప్రకటించారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి

దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 5 లక్షల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే సూర్యాపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లను వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ఎట్టి పరిస్థితులలో ఆపమని, గుడిసె ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి గుడిశలేని తెలంగాణగా మారుస్తామని అన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గానికి అదనపు ఇండ్లు, రోడ్లు మంజూరు చేయండి

తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లను మంజూరు చేయాలని, అదనంగా ఇండ్లు మంజూరు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విజ్ఞప్తి చేశారు. పొలాలను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కులు లేనందువల్ల ఎన్నో బాధలకు గురయ్యారని, అలాంటి 60 సంవత్సరాల సమస్య తీర్చినందుకు రెవెన్యూ మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. భూమి అనేది రైతుకు ఆత్మ గౌరవం అని, భూమి హక్కు లేకుంటే గుర్తింపు ఉండదని అన్నారు.

1044 ఎకరాలకు పట్టాల పంపిణీ

నూతనకల్, మద్దిరాల మండలాలలో 1060 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. వివిధ కారణాలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా నూతనకల్, మద్దిరాల మండలాలలోని 15 గ్రామాలలో 3000 ఎకరాలకు పైగా భూములన్ని సర్వే చేసి పరిశీలించి రైతుల పొలాల వద్దకు వెళ్లి వారికి నోటీసులు ఇచ్చిన పిదప ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించడం జరిగిందని వెల్లడించారు. సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. వీటితోపాటు భూభారతి కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఇస్తున్నామని, ఖాతాలు లేని వారికి కూడా కొత్తగా ఖాతాలు ఇస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, సిసిఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వీస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బన్సీలాల్‌పేట్‌లో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న పలువురు నూతన సభ్యులు

**డా. కోట నీలిమ, కె. దీపక్ జాను సమక్షంలో పార్టీలో చేరిక**

హైదరాబాద్, సనత్‌నగర్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 29:

నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరింది. జబ్బర్ కాంప్లెక్స్ వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్‌కు చెందిన పలువురు నూతన సభ్యులు జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎంపీ సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై.ఎం. విజయ్ కుమార్ గారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సనత్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, ఏఐసీసీ సభ్యురాలు డా. కోట నీలిమ గారు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె. దీపక్ జాను గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతన సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, రాహుల్ గాంధీ గారి నాయకత్వం, తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంపై పూర్తి విశ్వాసంతోనే పార్టీలో చేరుతున్నట్లు నూతన సభ్యులు తెలిపారు.

**పార్టీలో చేరిన వారు**

సిహెచ్. శివకుమార్, సిహెచ్. లింగమూర్తి, జి. ఎల్లేష్, ఎం. శ్రీధర్, పి. ప్రవీణ్ చారి, సిహెచ్. వెంకట్ రెడ్డి, ఎం. నవీన్, ఎల్. వీరస్వామి, ఏ. రాజు, ఏ. అంజయ్య, కె. సూర్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు జి.ఎల్. రమేష్ బాబు, పద్మారావునగర్ డివిజన్ అధ్యక్షుడు మెరుగు జగదీశ్వర్, బన్సీలాల్‌పేట్ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ ఏ. మహేష్, పీసీసీ మాజీ కార్యదర్శి మల్లం



రమేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సికింద్రాబాద్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కృపా ప్రసాద్, ఎస్సీ సెల్ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కొండల్, డీసీ ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాస్, డీసీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. నారాయణ, సికింద్రాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె. రాజశేఖర్ రావు అనసూయ, భాగ్యమ్మ, ఎం. యాదవ్ చారి, మామిడాల బాలకృష్ణ, సుమన్, దినేష్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. సునీల్, కొండ్రు రమేష్, వినయ్, పాండు, హేమంత్ జి., శ్యామ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 29:

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమం అమలులో భాగంగా శనివారం అమలాపురం ఆర్డీవో సరళాదేవిసమక్షంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రీ-సర్వే కార్యక్రమం అమలుపై దాట్ల సుబ్బరాజు అధికారులకు పలు స్పష్టమైన సూచనలు చేశారు. రీ-సర్వే సందర్భంగా రైతులకు పూర్తి అవగాహన, సమాచారం కల్పించాలని, వారికి తలెత్తే అన్ని సందేహాలను



ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సున్నితంగా మరియు పారదర్శకంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైన అన్ని శాఖలతో సమన్వయం



చేసుకుంటూరీ-సర్వేకార్యక్రమాన్నిసమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన 'స్వర నీరాజనం'




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :**
'స్వర నీరాజనం' ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు సివి ప్రసాద్ నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగర్, యాంకర్ లక్ష్మీతులసి, గాయకుడు రమణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయనీ గాయకులు గౌరి, లక్ష్మీరత్నం, రామలక్ష్మి శశిరేఖ, జ్యోతిర్మయి , సాయిపావని, వెంకటేశ్వరరావు శ్రీనివాస మూర్తి, శంకర్ , రమేష్శ్రీనివాస పరుస, గోపీకృష్ణ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన ఘంటసాల 'సుమధుర గీతాలు' గాన విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :**
లలిత ప్రియ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయనీ–గాయకులచే పద్మశ్రీ ఘంటసాల 'సుమధుర గీతాలు' గాన విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా
సంస్థ అధ్యక్షుడు నేదునూరి శ్యామకృష్ణ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## శివాని ఆర్ట్స్ ఆధ్వర్యంలో పద్య నాటకోత్సవాలు & ప్రతిభా పురస్కారాలు







**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 29 :**
శివాని ఆర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నెలనెలా పద్య నాటకోత్సవాలలో భాగంగా శ్రీ కృష్ణ రాయభారం, సత్య హరిశ్చంద్రీయము శ్మశాన ఘట్టము నాటక ప్రదర్శనలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి శివాని', 'ప్రతిభా పురస్కారాలు' చేశారు అందజేశారు. సంస్థ స్థాపక అధ్యక్షులు పరమేశ్వర్ సభను సమన్వయం చేశారు.











## ఆకట్టుకున్న సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం






**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :**
కళా తపస్విని డా. కిరణ్మయి బొనాల శిష్యురాలైన సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం 'సమ్మోహన కృష్ణ షాద్ తరంగిణి' పేరిట శనివారం రాత్రి సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ప్రముఖ సినీ టీవీ నటులు సి.వి.ఎల్. నరసింహ రావు యక్షగాన కంఠీరవగురు డా. పసుమర్తి శేషు బాబు, గ్లోబ్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్ డైరెక్టర్ లయన్ డా. సత్యనారాయణ సంఘిశెట్టి పాల్గొన్నారు. నర్తకి సమ్మోహన కృష్ణ పదవర్ణం, గణేష్ పంచతంత్ర, ఉషా ప్రవేశ దరువు, కృష్ణ నీ బేగానే బరో, శ్లోకాభినయనంతో జల్లికట్టు తదితర అంశాలపై ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. నర్తకి సమ్మోహన కృష్ణ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ అధ్యక్షురాలు పద్మా కళ్యాణ్ పాల్గొన్నారు.

## కుమారి అక్షిత భరతనాట్య అరంగేట్రం




**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29:**
ప్రముఖ నాట్య, సంగీత విద్వాంసురాలు, వర్ణ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ స్మితా మాధవ్ శిష్యురాలు కుమారి అక్షిత భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన 'వర్ణ ఆర్ట్స్ అకాడమీ' ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లాసికల్ ఓకలిస్ట్ హరిణి రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అరుణ బాల సుబ్రమణియన్ కుమార్తె అయిన అక్షిత శర్మ భరతనాట్యంలో విశేష సాధన చేసి భరతనాట్య అరంగేట్రం చేయడం అభినందనీయమన్నారు. గురు డాక్టర్ స్మితా మాధవ్ భారతీయ సంస్కృతి కలలను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు వర్ణ ఆర్ట్స్ అకాడమీ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు నాట్య శిక్షణ అందిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్నిప్రదర్శనలుప్రదర్శించాలని ఆకాంక్షించారు . అకాడమీ భరతనాట్య విభాగాధిపతి భార్గవి పరమేశ్వరన్ సహాయ సహకారాలు అందించారు.
కుమారి అక్షిత శర్మ ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. చిన్న వయసులోనే భరతనాట్యం అనే కలపై మక్కువతో ప్రాథమిక శిక్షను ఉమా రాధ వద్ద ప్రారంభించి నాలుగు సంవత్సరాల క్రితం వర్ణ ఆర్ట్స్ అకాడమీలో చేరి గురువులు స్మిత మాధవ్, భార్గవి పరమేశ్వరన్ శిక్షణలో అంకితభావంతో,క్రమశిక్షణ శిష్యురాలు రాణించి గురువులతో కలిసి ప్రదర్శనలు ఇచ్చే అవకాశాలు లభించడంతో కుమారి అక్షిత పశు పతి ఆలయం, కాశి, అయోధ్య, తిరుచానూర్, వంటి ప్రతిష్టాత్మక నృత్య ప్రదర్శనలో పాల్గొని అందరి ప్రశంసలను పొందారు . నృత్యంతో పాటు కర్ణాటక సంగీతం, శాస్త్రీయ సంగీతం, చిత్రలేఖనం రంగాలలో కూడా బహుమతులు గెల్చుకుంది. కుమారి అక్షిత మాట్లాడుతూ దైవ కృపతో పెద్దల ప్రోత్సాహంతో గురువుల అమూల్యమైన మార్గదర్శకత్వంతో భరతనాట్య అరంగేట్రం చేయడం నా జీవితంలో మైలురాయిగా నిలిచిపోయిందని, స్నేహితులు బంధువుల మధ్య అరంగేట్రం చేయడం వారందరి ఆశీర్వాదాలు పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :**
"మెగా స్టార్" చిరంజీవి, "కింగ్" నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక సినీ సంగీత విభావరి ఉష మ్యూజిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోచిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మల్లాది విష్ణుకుమార్, కార్యదర్శి



మల్లాది ఉష నిర్వహణలో గాయనీ గాయకులు



ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## క్రీడాకారులకు ఘన సన్మానం



**నల్లగొండ జిల్లా ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 29 :**
హాలియా: జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి హాలియా ప్రాంతానికి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. అనుముల మండలంహాలియాలోని శ్రీ శ్లోక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులను అభినందించి సత్కరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు హాజరై క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను మరింతగా మెరుగుపరుచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
విద్యార్థుల జీవితంలో క్రీడల ప్రాధాన్యత ఎంతో గొప్పదని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాధ్య, డైరెక్టర్ గుజ్జర్ నవీన్ కుమార్, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136